# సంపాదకీయం

బుధవారం, జూలై 08, 2026

## త్వరలో గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్

భారతీయులకు బంగారంపై ఉన్న మక్కువ, సెంటిమెంట్ ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. శుభకార్యం ఏదైనా, పండగ ఏదైనా సెంటిమెంట్‌గా కొనే పసిడి.. కాలక్రమేణా ఇళ్లలోని లాకర్లలోనో, బ్యాంకు బీరువాల్లోనో నిరుపయోగంగా ఉండిపోతుంది. దేశ ఆర్థిక చిత్రం పరంగా చూస్తే, ఈ నిర్ణయం అత్యంత కీలకం కానుంది. భారతదేశం ప్రతి ఏటా వందల టన్నుల బంగారాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం వల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యం బయటకు వెళ్ళిపోతూ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ పై ఒత్తిడి పెరుగుతోంది. మన దేశ సరిహద్దుల్లోనే ఇళ్లల్లో ఉన్న 30,000 టన్నుల బంగారంలో కేవలం 5 నుండి 10 శాతం భాగాన్ని చలామణిలోకి తీసుకురాగలిగినా.. రాబోయే ఐదేళ్లలో బంగారం దిగుమతులపై భారం సగానికి పైగా తగ్గుతుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి విలువను మరింత బలోపేతం చేయడానికి ఎంతో దోహదపడుతుంది. అంతర్జాతీయ మార్కెట్ నివేదికల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30,000 టన్నుల గృహ వినియోగ బంగారం నిద్రాణంగా ఉంది. అంతర్జాతీయంగా పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో.. ఈ భారీ సంపదను దేశ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన సరికొత్త ప్రణాళికను సిద్ధం చేస్తోంది. పెరిగిపోతున్న పసిడి ధరలు దేశ దిగుమతి బిల్లుపై , రూపాయి విలువపై తీవ్ర ప్రభావం చూపుతున్న సమయంలో, పాత గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ కు కీలక మార్పులు చేస్తూ కేంద్రం ఈ కొత్త సంస్కరణను తీసుకురాబోతోంది. ఈ పునరుద్ధరించిన కొత్త విధానాన్ని రాబోయే ఆగస్టు నాటికి దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. నిజానికి, గతంలో 2015లోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ గోల్డ్ మానిటైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నాటి నుండి ఇప్పటివరకు దశాబ్ద కాలంలో కేవలం 39 టన్నుల బంగారాన్ని మాత్రమే ప్రభుత్వం ఈ పథకం కింద సేకరించగలిగింది. కఠినమైన బ్యాంకింగ్ నిబంధనలు, బంగారాన్ని కరిగించడానికి కస్టమర్లకు ఉండే సెంటిమెంట్ అడ్డంకులు, ప్యూరిటీ వెరిఫికేషన్ సెంటర్ల కొరత , అవగాహన లోపం దీనికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అందుకే ఈసారి సాంప్రదాయ బ్యాంకులపైనే కాకుండా, ఏకంగా జువెలర్స్‌నే నేరుగా రంగంలోకి దించాలని కేంద్రం డిసైడ్ అయింది. ఈ కొత్త పాలసీలోని అత్యంత కీలకమైన మార్పు ఏంటంటే.. ఇకపై సామాన్య ప్రజలు తమ వద్ద ఉన్న నిరుపయోగ బంగారాన్ని డిపాజిట్ చేయడానికి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. తాము క్రమం తప్పకుండా వెళ్లే, నమ్మకమైన స్థానిక జువెల వద్దకే నేరుగా వెళ్లవచ్చు. బంగారం వ్యాపారులే నేరుగా కస్టమర్ల నుంచి ఈ పసిడి డిపాజిట్లను సేకరించి, వాటిని ఒకచోట చేర్చే బాధ్యతను తీసుకుంటారు. తరతరాలుగా స్థానిక వ్యాపారులతో భారతీయ కుటుంబాలకు ఉండే సత్సంబంధాలను, నమ్మకాన్ని వాడుకోవడం ద్వారా ఈ స్కీమ్‌ను విజయవంతం చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జువెలర్లను కలెక్షన్ అండ్ ప్యూరిటీ టెస్టింగ్ సెంటర్లు గా గుర్తించడం ద్వారా మౌలిక సదుపాయాల కొరతను అధిగమించవచ్చు. ఈ సరికొత్త వ్యూహం వల్ల అటు ప్రభుత్వానికి, ఇటు జువెలర్లకు , సామాన్య వినియోగదారులకు ముగ్గురికీ లాభం చేకూరనుంది . దేశీయంగానే పాత బంగారం రీసైక్లింగ్ ద్వారా అందుబాటులోకి రావడం వల్ల జువెలర్లకు విదేశాల నుంచి కొత్త బంగారాన్ని దిగుమతి చేసుకునే సోర్సింగ్ ఖర్చులు , ప్రీమియంలు భారీగా తగ్గుతాయి. ఫలితంగా దేశీయ మార్కెట్లో బంగారం కొరత తగ్గుతుంది. మరోవైపు, ఇళ్లలో లాకర్లకే పరిమితమై ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని బంగారానికి ప్రభుత్వం బాండ్ల రూపంలో వార్షిక వడ్డీ కల్పిస్తుంది కాబట్టి, సామాన్య ప్రజలకు ఇది ఒక అద్భుతమైన అదనపు ఆదాయ వనరుగా , సురక్షితమైన పెట్టుబడిగా మారుతుంది. డిపాజిట్ గడువు ముగిసిన తర్వాత అంతే బరువు గల స్వచ్ఛమైన బంగారాన్ని లేదా నాటి మార్కెట్ ధర ప్రకారం నగదును పొందే వెసులుబాటు కూడా ఉంటుంది. రాబోయే ఆగస్టులో ప్రారంభం కానున్న ఈ సరికొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ పాత లోపాలను అధిగమించి ఏ మేరకు సక్సెస్ అవుతుందనేది ఇప్పుడు వ్యాపార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. సాంప్రదాయకంగా గోల్డ్ లాకర్ సెంటిమెంట్ ను, ఆభరణాల రూపాన్ని మార్చడానికి ఇష్టపడని భారతీయ కుటుంబాలు.. ప్రభుత్వం కల్పిస్తున్న లీగల్ గ్యారెంటీని, జువెలర్ల ద్వారా లభించబోయే సులువైన డిపాజిట్ ప్రక్రియను ఏ మేరకు అందిపుచ్చుకుంటాయో వేచి చూడాలి. ఈ పథకం గనుక క్షేత్రస్థాయిలో విజయవంతమైతే.. భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త 'పసిడి వెలుగులు' రావడం ఖాయమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

- ఎడిటర్

# మహారాష్ట్రను ముంచెత్తుతున్న వానలు



## 200 మిమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు

ముంబై, జూలై 7, (న్యూస్ పల్స్) మహారాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ఉగ్రరూపం దాల్చాయి. గత 48 గంటలుగా కురుస్తున్న అసాధారణ భారీ వర్షాలకు ఆర్థిక రాజధాని ముంబైతో పాటు సాంస్కృతిక రాజధాని పుణె నగరం పూర్తిగా స్తంభించిపోయాయి. ముఖ్యంగా పుణె జిల్లాలోని పశ్చిమ కనుమలు పరిధిలో మేఘమథనం జరుగుతోంది. ఘాట్ సెక్షన్లలోని పలు వాతావరణ కేంద్రాల్లో ఇప్పటికే 200 మిమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కాగా, పుణె నగర పరిసర ప్రాంతాల్లో సగటున 100 మిమీ మార్కును దాటేసింది. ఈ జలప్రళయం కారణంగా ఇటు పుణె, అటు ముంబై, కొంకణ్ రీజియన్‌లలో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. భారత వాతావరణ శాఖ ముంబై, థాణే, పాల్ఘర్, రాయ్‌గఢ్ జిల్లాలకు అత్యంత ప్రమాదకరమైన రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ భారీ వర్షాల ధాటికి ముంబై-పుణె నగరాల మధ్య రవాణా వ్యవస్థ పూర్తిగా పడకేసింది. నిరంతరాయంగా కురుస్తున్న వానలకు ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే లోని ఖోపోలి-కుస్గావ్ మిస్సింగ్ లింక్ సొరంగం సమీపంలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. టన్నుల కొద్దీ రాళ్లు, మట్టి రోడ్డుపైకి దూసుకురావడంతో ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు పాత ముంబై-పుణె హైవేపై కూడా రాత్రీపగలు ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ముంబై డివిజన్ పరిధిలోని థాకూర్వాడి - మంకీ హిల్ సెక్షన్ల మధ్య రైల్వే ట్రాక్‌లపై కూడా కొండరాళ్లు పడటంతో ముంబై-పుణె మధ్య నడిచే ఇంటర్‌సిటీ మరియు సుదూర ప్రాంతాల రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది లేదా దారిమళ్లించింది. వర్షాల తీవ్రతను దృష్ట్యా ముంబై, పుణె, థాణే, నవీ ముంబై పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు విద్యాశాఖ తక్షణ సెలవు ప్రకటించింది. ప్రైవేట్ ఆఫీసుల ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది. రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పుణె జిల్లాలోని మావల్ తహసీల్ పరిధిలో ఒక ఇల్లు కొండచరియల కింద నలిగిపోగా, ఇంద్రాయణి నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఆలంది మున్సిపల్ కౌన్సిల్ నదిపై ఉన్న అన్ని వంతెనలను మూసివేసింది. పుణె-కోలాడ్ రోడ్డు ఒక విభాగంలో



కుంగిపోవడంతో ఆ రూట్ క్లోజ్ అయింది. పర్యాటకుల భద్రత దృష్ట్యా ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన సింహగడ్ కోట ను రెండు రోజుల పాటు పూర్తిగా బంద్ చేశారు. పుణె శివార్లలో వరదల్లో చిక్కుకుపోయిన ఒక ప్రైవేట్ బస్సులోని 37 మంది ప్రయాణికులను ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ప్రాణాలకు తెగించి సురక్షితంగా రక్షించాయి. ఇటు ముంబై నగరంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. విఖ్రోలి,కొలాబా,మాతుంగవంటిలోతట్టు ప్రాంతాలు మోకాళ్లోతు నీటిలో మునిగిపోయాయి. పశ్చిమ రైల్వే పరిధిలోని వసాయ్ రోడ్ - విరార్ సెక్షన్లలో పట్టాలు పూర్తిగా నీట మునగడంతో 20 కి పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు మధ్యలోనే నిలిచిపోయాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో రన్‌వే రక్షణ చర్యల దృష్ట్యా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మహారాష్ట్ర అసెంబ్లీని సైతం వర్షాల కారణంగా ఒకరోజు వాయిదా వేయాల్సి వచ్చింది. గత 3-4 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్ష సంబంధిత ఘటనల్లో 13 మంది ప్రాణాలు కోల్పోయారని విపత్తు నిర్వహణ మంత్రి గిరీష్ మహాజన్ ప్రకటించారు.

# అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

### అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

### ఆయిల్ పామ్ సాగు అన్ని విధాలుగా శ్రేయస్కరం

### : స్వీయ అనుభవాన్ని వెల్లడించిన ఆదర్శ రైతులు




నిజామాబాద్, జూలై 07 : అధిక దిగుబడి, మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు జిల్లాలోని ఆదర్శ రైతులు చొరవ చూపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మాక్లూర్ మండలం చిన్నాపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై మంగళవారం స్థానిక రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, సంప్రదాయ వరి పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేపడితే కలిగే ప్రయోజనాల గురించి అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి దిగుబడులు పొందుతున్న ఆదర్శ రైతులు జైడి మధుసూదన్, లక్ష్మణ్, గడ్డం గంగారెడ్డి, సుధాకర్ తదితరులు తమ స్వీయ అనుభవాలను తోటి రైతులకు తెలియజేశారు. ప్రభుత్వ సబ్సిడీతో తాము ఆయిల్ పామ్ పంట సాగు చేశామని, ప్రస్తుతం మంచి దిగుబడి చేతికి వచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అంతర పంట సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని సైతం ఆర్జించడం జరిగిందని వివరించారు. డ్రిప్ ఏర్పాటు కోసం 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే డ్రిప్ పరికరాలను సమకూర్చిందని అన్నారు. తాము సహచర ఆదర్శ రైతులు కలిసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్లి ముందుగా ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేశామని, ఏ రకంగా చూసినా ఈ పంట అధిక లాభాలు అందిస్తుందని గమనించి తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు. వరి, పసుపు వంటి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అని నిరూపితం అయ్యిందని రైతులు తమ స్వీయ అనుభవాన్ని తోటి రైతులతో పంచుకున్నారు. బైబ్యాక్ ఒప్పందాన్ని అనుసరిస్తూ, ప్రీ-యూనిక్ కంపెనీ వారు మద్దతు ధర చెల్లిస్తూ కలెక్షన్ సెంటర్ల ద్వారా ఆయిల్ పామ్ పంట దిగుబడిని సేకరిస్తున్నారని అన్నారు. పంట సాగులో తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, పైపెచ్చు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు శ్రమ, ఖర్చు కూడా ఎంతో తక్కువ అని తన వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మిగితా రైతులు కూడా ఇదే స్ఫూర్తితో ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ పంట సాగుకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, పంట సాగుకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ సీజన్ లో 1600 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, రైతుల ప్రయోజనార్థం కనీసం 2000 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగును ప్రోత్సహించాలని నిర్ణయించామని అన్నారు. స్థానికంగా జిల్లాలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కానుందని, ఇప్పటికే ఆయిల్ పామ్ దిగుబడుల సేకరణ కోసం కలెక్షన్ సెంటర్లను అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు. వరి సాగు వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, ప్రధానంగా కూలీల కొరతతో అవస్థలకు గురి కావాల్సి వచ్చిందని అన్నారు. అంతేకాకుండా ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరమని ఈ పంట ప్రయోజనాల గురించి ప్రతి రైతు అవగాహన కల్పించుకుని నూతనత్వం కోసం, ప్రయోగాత్మక పద్ధతిలో అయినా సాగుకు ముందుకు రావాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని, ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు సాలీనా 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇన్‌పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను 90 శాతం సబ్సిడీతో మంజూరు చేస్తోందని, ఆయిల్ పామ్ మొక్కలపై కూడా సబ్సిడీని అందిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, మద్దతు ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదన్నారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రూ. లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక్కసారి ఆయిల్ పామ్ సాగు చేపడితే, కనీసం ముప్పై సంవత్సరాల పాటు ఈ పంట ద్వారా గణనీయమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ఉపయోగపడే ఆధునిక పరికరాలను సబ్సిడీపైఅందించేలాచొరవచూపుతామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిని కనబరుస్తూ, అవగాహన సదస్సులో కలెక్టర్ సమక్షంలోనే డీ.డీలు చెల్లించేందుకు ముందుకు రాగా, కలెక్టర్ వారిని అభినందించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి గంగాధర్, రాహుల్ రాజ్, బాశెట్టి లక్ష్మణ్ తదితర రైతులను ఘనంగా సన్మానించారు. ఆయిల్ పామ్ పంట దిగుబడులతో కూడిన ఉత్పత్తులు, అధునాతన వ్యవసాయ పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రైతులకు కలిసి సందర్శించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ప్రీ-యూనిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కిరణ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డిజిటల్' పాలిటిక్స్ వర్సెస్ 'రోడ్ పాలిటిక్స్

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత కీలకమైన, అనూహ్యమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నట్లు బీఆర్ఎస్ ఇంకా పూర్తిస్థాయి ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదు అనే అసంతృప్తి నిజమేనని నిరూపిస్తూ.. గులాబీ గూటిలో పెద్ద చీలికే వచ్చేసింది. కేటీఆర్ లీడర్‌షిప్ స్టైల్ నచ్చక, పార్టీ అంతర్గత విభేదాలతో బీఆర్ఎస్ నుండి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత.. ఏకంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో సరికొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించి జోరుగా ప్రజల్లోకి వెళ్తున్నారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియా వేదికగా, ఏసీ రూముల్లో ప్రెస్ మీట్లు పెడుతూ డిజిటల్ పోరాటాలు చేస్తుంటే.. సొంత పార్టీ పెట్టుకున్న కవిత మాత్రం పాత ఉద్యమ శైలిని అందిపుచ్చుకుని నేరుగా రోడ్లెక్కి వీధి పోరాటాలు చేస్తుండటం గులాబీ కేడర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కార్పొరేట్ తరహాలో సాగే కేటీఆర్ హైటెక్ పాలిటిక్స్‌కు కాలం చెల్లిందని భావించిన కవిత.. గ్రౌండ్ లెవెల్‌లో కరడుగట్టిన తెలంగాణ సెంటిమెంట్‌ను, నిరుద్యోగుల సమస్యలను ఎజెండాగా మార్చుకున్నారు.

# టీఆర్పీలపై కేంద్రం నిషేధం...

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్) టీవీ చానెల్స్ కి కేంద్ర ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. టీవీ చానెల్స్ ఆదాయానికి కొలమానం గా నిలిచే ఖీఖ రేటింగ్స్ పై నిషేధం విధిస్తు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ రేటింగ్స్ ఆధారంగానే టీవీ చానెల్స్ కి కమర్షియల్ యాడ్స్ వస్తుంటాయి. రేటింగ్స్ ని బట్టే టీవీ చానెల్స్ యాజమాన్యాలు భారీ రేంజ్ యాడ్స్ ద్వారా డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. ఇకపై అలాంటి అవకాశాలు తగ్గిపోనున్నాయి. దేశం లోని అన్ని రకాల టీవీ చానెల్స్ ర్యాంకింగ్స్ , రేటింగ్స్ ని నిలిపివేస్తూ కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఈ టీఆర్పీ రేటింగ్స్ వ్యవహారం లో తీవ్రమైన వివాదాలు తలెత్తాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం న్యూస్ చానెల్స్ రేటింగ్స్ ని నిలిపివేసింది. ఇప్పుడు లేటెస్ట్ గా జనరల్ ఎంటర్టైన్మెంట్ , సినిమా , స్పోర్ట్స్ సహా అన్ని రకాల ఎంటర్టైన్మెంట్ చానెల్స్ కి కూడా రేటింగ్స్ ని నిలిపివేసింది. ఈ కఠిన నిర్ణయం వెనుక కారణాలు ఉన్నాయి. కొన్ని ఛానళ్ళు అనుచిత , అక్రమ పద్ధతులు అనుసరించడమే అందుకు ప్రధాన కారణం. బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ లెక్కిస్తున్న ప్రస్తుత బార్-ఓ-మీటర్ల వ్యవస్థను కొన్ని పెద్ద నెట్ వర్కులు మేనేజ్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. తప్పుడు పద్ధతుల్లో రేటింగ్స్ ని పెంచుకొని ప్రకటనదారులు మోసం చేస్తున్నాయనే ఆరోపణలు ఈమధ్య కాలం లో ఎక్కువగా వెల్లువెత్తాయి. కేవలం రేటింగ్స్ రేసులో ముందంజలో ఉండడం కోసం ఛానళ్ళు కంటెంట్ లోని నాణ్యత ని దిగజారుస్తున్నారని , అది సమాజం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ టీఆర్పీ రేటింగ్స్ విధానానికి ప్రత్యామ్నాయంగా పారదర్శకతతో కూడిన వ్యవస్థని తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సాంకేతిక నిపుణులు , ఐటీ రంగ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం డిజిటల్ సెట్-టాప్ బాక్సుల ద్వారా వచ్చే డేటాను రియల్-టైమ్‌లో పారదర్శకంగా చూసే విధానాన్ని ఈ ప్రత్యామ్నాయ వ్యవస్థ కోసం పరిశీలిస్తున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం టెలివిజన్ ఇండస్ట్రీని , అడ్వర్టైజింగ్ రంగాన్ని తీవ్రగ్రాంతికి గురిచేసింది. ఎందుకంటే ప్రతీ ఏటా వేల కోట్ల రూపాయిల ఆదాయం యాడ్స్ రూపం లో వచ్చేవి , ఇవన్నీ రేటింగ్స్ ఆధారంగానే జరిగేవి. ఇప్పుడు కొత్త వ్యవస్థ అమ్మల్లోకి వచ్చే వరకు రేటింగ్స్ నిలిపివేయడం వల్ల వంద కోట్ల నష్టాలు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూడాలి.

## కొత్త నేమ్ ... చైతన్యకు కలిసొస్తుందా...

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)ఒకప్పుడు అక్కినేని ఫ్యామిలీకి చాలా మంచి క్రేజ్ ఉండేది. నాగేశ్వరరావు ఎన్నో వైవిధ్యమైన పాత్రలను చేసి ప్రేక్షకుల్లో విశేషమైన ఆదరణను సంపాదించుకున్నాడు. ఎన్టీఆర్ తో పాటు పోటీపడి నటించి ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నాడు. ఇక ఆయన తర్వాత తన నట వారసుడిగా ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చిన నాగార్జున సైతం ఇండస్ట్రీలో ఉన్న టాప్ హీరోల్లో తను కూడా ఒకడిగా ఎదిగాడు. ఇక ఇలాంటి క్రమంలోనే ఆ ఫ్యామిలీ నుంచి వచ్చిన మూడోతరం హీరోలు ఎంత మాత్రం వాళ్ళ సత్తాను చాటులేక పోతున్నారు. కారణం ఏంటి అంటే వాళ్ళు ఎంచుకున్న సబ్జెక్టులు ప్రేక్షకులను ఏమాత్రం అట్రాక్ట్ చేయలేకపోతున్నాయి. మిగతా హీరోలతో పోలిస్తే వీళ్ళు చాలా వరకు వెనుకబడిపోయారనే చెప్పాలి. ఇలాంటి క్రమంలోనే అఖిల్ ప్రస్తుతం లెనిన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాతో ఎలాగైనా సరే తనకంటూ ఒక స్టాండర్డ్ ను ఏర్పాటు చేసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నాడు. దానికోసమే ఆయన శతవిధాల కష్టపడుతున్నాడు. ఇక దాంతో పాటుగా తన పేరును నాగ అఖిల్ అని మార్చుకున్నట్టుగా కూడా తెలుస్తుంది. లెనిన్ మూవీ టైటిల్ లో నాగ అఖిల్ గా మనం చూడబోతున్నాం. వాళ్ల ఫ్యామిలీ లో ఉన్న హీరోలందరికి నాగ అనేది వస్తే సక్సెస్ సాధిస్తారు అనే ఒక నమ్మకాన్ని వాళ్ళు ఫాలో అవుతున్నారు. నాగేశ్వరరావు దగ్గర నుంచి నాగచైతన్య వరకు ప్రతి ఒక్కరికి పేరు ముందు నాగ అనేది కామన్ అయిపోయింది.

# ఒవైసీ విద్యా సంస్థలపై రాజకీయ రంగు

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్) తెలంగాణలో ఓవైసీల నేతృత్వంలోని ఫాతిమా విద్యాసంస్థల భూముల వ్యవహారం మరోసారి రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, కోర్టుల అక్షింతలు, అధికార-విపక్షాల మధ్య సవాల్-ప్రతిసవాళ్లతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేయగా, ఈ వ్యవహారం కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల మధ్య పదునైన విమర్శల యుద్ధానికి దారితీసింది. ఫాతిమా విద్యాసంస్థల ఉల్లంఘనలపై విచారణ సందర్భంగా ప్రభుత్వ విభాగాలు కోర్టుకు సమర్పించిన నివేదికలు, చెప్పిన సమాధానాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాము ఈ సంస్థలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని హైకోర్టుకు స్పష్టం చేసింది. తాము ప్రస్తుతం సర్వే వ్యవహారాల్లో బిజీగా ఉన్నామంటూ కాలయాపన సమాధానం ఇచ్చింది. నివేదిక ఇచ్చేందుకు కొంత గడువు కావాలని కోరింది. చెరువులు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఇతర శాఖల నుంచి స్పష్టమైన నివేదికలు వస్తేనే తాము తదుపరి చర్యలు తీసుకోగలమని వివరించింది. ఒకరిపై ఒకరు నెపం నెట్టేస్తూ, బాధ్యతల నుంచి తప్పుకునేలా ఉన్న ప్రభుత్వ శాఖల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులు ఇన్నిసార్లు చీవాట్లు పెడుతున్నా, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని న్యాయస్థానం నిలదీసింది. హైకోర్టు వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని విపక్షాలు ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచాయి. ముఖ్యంగా బీజేపీ ఈ వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అక్రమ కట్టడాలపై బుల్డోజర్లు నడుపుతామని చెప్తున్న హైడ్రా, ఫాతిమా విద్యాసంస్థల జోలికి ఎందుకు వెళ్లడం లేదని బీజేపీ ప్రశ్నిస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ ఈ వివాదంపై అత్యంత ఘాటుగా స్పందించారు. తాము అధికారంలోకి వస్తే ఓవైసీ విద్యాసంస్థలను కూల్చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి. దీనికి ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ అంతే దీటుగా కౌంటర్ ఇచ్చారు. "ఒక విద్యాసంస్థను కూల్చితే.. వంద విద్యాసంస్థలను కడతాం" అంటూ సవాల్ విసిరారు. తమ విద్యాసంస్థలను, మైనారిటీల హక్కులను ఎలా కాపాడుకోవాలో తమకు బాగా తెలుసంటూ ఆయన స్పష్టం చేశారుఅక్బరుద్దీన్ ఓవైసీ కామెంట్స్ పై మరో కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓవైసీ సోదరులు బహిరంగంగా ప్రభుత్వాన్ని, చట్టాన్ని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు వెనకడుగు వేస్తోందని ఆయన ప్రశ్నించారు. ఓవైసీ అంటే రేవంత్ రెడ్డికి అంత భయమా అని నిలదీశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఫాతిమా విద్యాసంస్థల వ్యవహారం కేవలం ఒక భూ వివాదంగానే కాకుండా, తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారింది. ఒకవైపు హైడ్రా యాక్షన్‌తో దూసుకుపోతున్నట్లు కనిపిస్తున్నా, ఎంఐఎం నేతలకు సంబంధించిన వ్యవహారాల్లో మాత్రం వెనకడుగు వేస్తోందనే ఇంప్రెషన్ ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. ప్రభుత్వ విభాగాలు కోర్టులో పొంతన లేని సమాధానాలు చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ గ్యాప్‌ను వాడుకుని తెలంగాణలో తామే ప్రధాన ప్రత్యామ్నాయం అని నిరూపించుకునేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కోర్టు తదుపరి ఆదేశాలు ఎలా ఉండబోతున్నాయి? హైడ్రా నిజంగానే చర్యలకు ఉపక్రమిస్తుందా? లేదా ప్రభుత్వ శాఖల మధ్య ఫైళ్ల కదలికల పేరుతో కాలయాపన జరుగుతుందా? అన్నది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది.

# 70 ఏళ్ల జీ హెచ్ ఎంసీ చట్టానికి ఫుల్ స్టాప్

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్) తెలంగాణలోని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మహానగర పాలనలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో 70ఏళ్ల జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి చెప్పబోతోంది. మూడు కార్పొరేషన్లు (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) కలిపి కొత్త చట్టాన్ని తీసుకువస్తోంది. ఈ మేరకు క్యూర్ ముసాయిదా బిల్లు (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) -2026ను ఆదివారం విడుదల చేసింది. ఈ బిల్లులో 43 చాప్టర్లు, తొమ్మిది షెడ్యూళ్లు ఉన్నాయి. జూలై 24 వ తేదీ వరకు ప్రజాభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎంఏయూడీ) శాఖ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) 2026 ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే హైదరాబాద్ పరిధిలోని ఆస్తి యాజమానులపై పన్నుభారం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న వార్షిక అద్దె విలువ విధానానికి బదులుగా, ఆస్తి మూలధన విలువ ఆధారంగా ప్రాపర్టీ ట్యాక్స్ ను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. అంతేకాక.. రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ణయించే మార్కెట్ విలువను ఆధారంగా తీసుకొని స్థలాలు, భవనాలపై ఆస్తిపన్ను విధించనున్నారు. దీంతో ముఖ్యంగా పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనేక ఆస్తులపై పన్ను గణనీయంగా పెరిగే అవకాశాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉన్న భవనాలకు పన్ను పెంపును దశలవారీగా అమలు చేసే అవకాశం ఉంది. కొత్తగా నిర్మించే భవనాలకు కొత్త విధానం వెంటనే అమల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం తెలుస్తోందక్యూర్ ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే.. క్యూర్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడతారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా.. అందులో ఎవరైనా నివాసం ఉండే పరిస్థితి ఉన్నా.. కమిషనర్లు 24 గంటల ముందు నోటీసులు ఇచ్చి సీజ్ చేయొచ్చు. ఒకవేళ ప్రజల భద్రతకు ఇబ్బందిగా ఉంటే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సీజ్ చేసే అవకాశం ఉంటుంది. క్యూర్ చట్టంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చారు. ఖాళీ స్థలాల్లో చెత్త ఉంటే ప్లాట్ మూలధన విలువలో 0.25శాతం మేర జరిమానా విధిస్తారు. చెత్త తొలగించే వరకు జరిమానాల విధింపు ఉంటుంది. ఈ విధానం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. క్యూర్ చట్టం ముసాయిదాలో ఆహార భద్రతకు సంబంధించి కీలక ప్రతిపాదనలు ఉన్నాయి. కొత్త చట్టంలో అధ్యాయం-33లో ఆహార భద్రత, పోషకాహారం అంశాలను చేర్చారు. దీని ప్రకారం పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కన్వీనర్‌గా 'ఆహార భద్రత, పోషకాహార కమిటీ' ఏర్పాటు చేస్తారు. క్యూర్ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల అమలును ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. పర్యావరణం పరిరక్షణకూ ఈ క్యూర్ బిల్లులో ప్రాధాన్యత ఇచ్చారు. విపత్తుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా విపత్తు తలెత్తితే ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేయడానికి క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. అంతేకాక హైడ్రాకు చట్టబద్ధ గుర్తింపు కల్పిస్తూ చెరువులు, కాలువలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో అప్పగించనున్నారు. క్యూర్ బిల్లులో సెక్షన్ -168 ప్రకారం.. అనుమతిలేని ఆస్తులు, అక్రమ నిర్మాణాల క్రయ విక్రయాలు, బదిలీలు నిషేధం, అనధికార నిర్మాణాల యాజమానులకు సంబంధిత అధికారి నోటీస్ జారీ చేసి నిషేధిత జాబితాలో చేర్చుతారు. ఈ నూతన బిల్లు ద్వారా నైట్ ఎకానమీకి ప్రోత్సాహం అందించే కీలక ప్రతిపాదన చేశారు. పలు ప్రాంతాలను నైట్ ఎకానమీ జోన్లుగా ప్రకటించి రాత్రంతా వ్యాపారాలకు అనుమతి ఇవ్వనున్నారు. క్యూర్‌లోని ప్రజలకు అన్ని అత్యవసర సేవలకు ఒకే ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి సమర్పించాలని పేర్కొంది. మూడు కార్పొరేషన్ల వెబ్ సైట్లలో ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. రాతపూర్వకంగా కూడా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ, సచివాలయం, హైదరాబాద్‌కు తమ సూచనలను పంపొచ్చని ప్రభుత్వం తెలిపింది. అయితే, ఈ సూచనలు, అభ్యంతరాలను కేవలం జులై 24వ తేదీ వరకు మాత్రమే స్వీకరించటం జరుగుతుందని ప్రభుత్వం ప్టం చేసింది.

# ఆహార కల్తీ నియంత్రణకు హైడ్రా తరహా చట్టం

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)తెలంగాణలో ఆహారకల్తీ, డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం కొత్తగా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనుంది. సీఎస్ సంజయ్‌జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌ల సమీక్షలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాలను ఒకే గొడుకు కిందకు తెస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొత్త శాఖకు ఒకే విభాగాధిపతి ఉంటారు. దీని పరిధిలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎఫ్ఎస్ఎల్, ప్రాసిక్యూషన్ విభాగాలు పనిచేస్తాయి. కల్తీ ముఠాలపై ఉక్కుపాదం మోపేందుకు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల నుంచి వెనక్కి వచ్చిన సిబ్బందిని ఈ కొత్త విభాగంలోకి పంపించనున్నారు. తెలంగాణలో ఆహారకల్తీ అతి పెద్ద సమస్యగా మారింది. వంటింటి సామాన్ల నుంచి పిల్లలు తినే చాక్లెట్లు, బిస్కెట్ల వరకు ప్రతిదీ కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ నేపథ్యంలో కల్తీని పూర్తిగా అణచివేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణను ప్రారంభించింది. ఆహారకల్తీ నియంత్రణ కోసం కొత్తగా ప్రత్యేక శాఖ లేదా విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం విడివిడిగా కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాలను ఒకే గొడుకు కిందకు తీసుకురానున్నారు. ఈ రెండు కీలక విభాగాలనూ విలీనం చేస్తూ ఏర్పడే ఈ కొత్త సూపర్ విభాగానికి ఒకే ఒక సమర్థుడైన విభాగాధిపతి నేతృత్వం వహించేలా తగిన అధికారిక చర్యలు తీసుకుంటున్నారు. ఆహార, ఔషధ రంగానికి చెందిన నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఉక్కుపాదం మోపేలా.. ఈ సరికొత్త శాఖ పరిధిలోనే ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, లీగల్ సెల్, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ల్యాబ్స్, పటిష్టమైన ప్రాసిక్యూషన్ విభాగాలను కూడా అంతర్భాగంగా ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు.. రాష్ట్రంలో యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న మాదకద్రవ్యాల కేసులను, అక్రమ రవాణాను సమూలంగా అరికట్టేందుకు కూడా ఈ శాఖ అత్యంత చురుగ్గా పనిచేస్తుందని ఉన్నతాధికారుల బృందం భావిస్తోంది. ఈ కొత్త రక్షణ విభాగానికి అత్యంత నైపుణ్యం కలిగిన బలగాల దళాన్ని కేటాయించనున్నారు. ఇందులో భాగంగానే ఇటీవలే ఎలైట్ యాంటీ-నక్సల్ ఫోర్స్ అయిన గ్రేహౌండ్స్, ఉగ్రవాద నిరోధక విభాగం ఆక్టోపస్‌ల నుంచి వెనక్కి పిలిపించిన అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందిని, కమాండోలను కొత్తగా ఏర్పాటు చేయబోయే ఈ ప్రతిష్టాత్మక ప్రత్యేక శాఖలోకి బదిలీ చేసేందుకు పరిపాలనాపరంగా రంగం సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, తయారీ కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించడంతో పాటు, నకిలీ మందుల ముఠాల గుట్టు రట్టు చేయడానికి ఈ కమాండో తరహా నిఘా విభాగం పగడ్బందీగా పనిచేయనుంది. అంతర్గత కసరత్తులన్నీ దాదాపు తుది దశకు చేరుకున్నందున త్వరలోనే ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈ సరికొత్త ఆహార, ఔషధ నియంత్రణ ప్రత్యేక శాఖ అధికారికంగా అందుబాటులోకి రానుందని అధికారులు వెల్లడించారు.

# బీటెక్ ఉద్యోగుల జీతాల మించి శానిటరీ ఉద్యోగుల జీతాలే...

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)హైదరాబాద్ మహానగరపాలక సంస్థ ఐటీ నిపుణుల కొరతను తీర్చేందుకు జారీ చేసిన ఒక టెండర్ నోటిఫికేషన్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నగరంలో ఎంతో నైపుణ్యం కలిగిన ఐటీ ఉద్యోగులకు ఆఫర్ చేస్తున్న వేతనాలు శాశ్వత శానిటేషన్ కార్మికుల జీతాల కంటే చాలా తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. జీహెచ్ఎంసీ ఒక సంవత్సరం కాల పరిమితిపై ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 25 మంది ఐటీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవడానికి తాజాగా నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అయితే ఇందులో ప్రతిపాదించిన పే స్కేల్ ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. ఈ అధికారిక నోటిఫికేషన్ ప్రకారం.. హార్డ్‌వేర్ ఇంజనీర్లు, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్లు, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్లు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు, ప్రోగ్రామర్లు, టీమ్ లీడర్లు, జీఐఎస్ అనలిస్టులు, వెబ్ డిజైనర్ల వంటి వివిధ విభాగాల నిపుణుల కోసం జీహెచ్ఎంసీ దరఖాస్తులను కోరింది. అయితే వీరికి కేటాయించిన వేతనాల వివరాలు గమనిస్తే.. 12 మంది హార్డ్‌వేర్ ఇంజనీర్ల పోస్టులకు నెలకు రూ. 28 వేల చొప్పున వేతనం ప్రతిపాదించారు. కనీసం మూడేళ్ల అనుభవంతో పాటు ఎంటెక్ ఉన్నత విద్యార్హత కలిగిన సీనియర్ జీఐఎస్ అనలిస్ట్‌కు నెలకు రూ. 37 వేలు మాత్రమే చెల్లించనున్నారు. బీటెక్ విద్యార్హతతో పాటు ఆరు సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల వెబ్ డిజైనర్ పోస్టుకు కేవలం రూ. 42 వేలు వేతనంగా నిర్ణయించారు. ఈ వేతన ప్యాకేజీలను జీహెచ్ఎంసీలోని శానిటేషన్ కార్మికుల జీతాలతో పోల్చి చూస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధుల సమాచారం ప్రకారం.. జీహెచ్ఎంసీలో కొత్తగా చేరే శానిటేషన్ కార్మికులకే (ఔట్ సోర్సింగ్ కాకుండా) ప్రారంభంలో నెలకు రూ. 30 వేల నుంచి రూ. 35 వేల వరకు వేతనం అందుతోంది. ఇక కార్పొరేషన్‌లో శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న సీనియర్ శానిటేషన్ కార్మికులు తమ సర్వీసు కాలాన్ని బట్టి నెలకు రూ. 50 వేల నుంచి గరిష్టంగా రూ. 80 వేల వరకు జీతాలు అందుకుంటున్నారు. విద్యా అర్హతలతో సంబంధం లేకపోయినా సీనియారిటీ కారణంగా వారి జీతాలు ఐటీ ఉద్యోగుల కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. ఈ తక్కువ వేతనాల వ్యత్యాసంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందిస్తూ.. ఐటీ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి గత ఐదేళ్లుగా ఎలాంటి పే-స్కేల్ సవరణలు జరగకపోవడమే దీనికి ప్రధాన కారణమని వివరించారు. ప్రభుత్వం 2022 సంవత్సరం నుంచి ఔట్‌సోర్సింగ్ ఐటీ పోస్టులకు సంబంధించి పీఆర్సీ నిబంధనలను అమలు చేయకపోవడంతో పాత జీతాలనే కొనసాగించాల్సి వస్తోందని పేర్కొన్నారు. కాగా, ఇలా తక్కువ జీతాలు పొందుతున్న ఐటీ ఉద్యోగులు జీహెచ్ఎంసీలో సాఫ్ట్‌వేర్ వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, సర్వర్లు, డెస్క్‌టాప్‌లు, ప్రింటర్ల నిర్వహణతో పాటు మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగానికి సలహాలు అందించడం వంటి కీలక సాంకేతిక బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ నల్లగొండలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్

రామగిరి, జూలై 07 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండలో డిగ్రీ మొదటి సంవత్సరం వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణి కర్ష తెలిపారు. అన్ని కోర్సులలో కలిపి మొత్తం 111 సీట్లు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్) గ్రూప్‌లో ఎస్సీ లో 7 సీట్లు, ఎస్టి కేటగిరిలో 1 సీటుతో కలిపి మొత్తం 8 సీట్లు ఎంపీసీఎస్ గ్రూపులో అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.

బిఎస్సీ (ఎం ఎస్ డి ఎస్ / ఎంఎస్ సి ఎస్) గ్రూపులో ఎస్సీ లో 25 సీట్లు, మైనారిటీ 1 సీటుతో కలిపి మొత్తంగా 26 సీట్లు ఉన్నాయి.

బీఎస్సీ (బి జెడ్ సి) గ్రూపులో ఎస్సీ లో 12 సీట్లు, ఎస్టి లో 1 సీట్లతో కలిపి 13 సీట్లు ఉన్నాయి.

బి ఎస్ సి (ఎం జెడ్ సి) గ్రూపులో ఎస్సీ లో 18 సీట్లు, ఎస్టి లో 2 సీట్లుతో కలిపి మొత్తంగా 20 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) లో ఎస్సీ లో 8 సీట్లు, మొత్తంగా 8 సీట్లు ఉన్నాయి.

బీకాం (బిజినెస్ అనలైటిక్స్) లో ఎస్సీ లో 16 సీట్లు, ఎస్టి లో 2 సీట్లు, మైనారిటీ లో 1 సీటు తో కలిపి 19 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

బీఏ (హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్) కోర్సులో ఎస్సీ లో 15 సీట్లు, ఎస్టి లో 1 సీటు, మైనారిటీ లో 1 సీటుతో కలిపి 17 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# గులాబీకి మల్లారెడ్డి గుడ్ బై...




హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)తనదైన డైలాగులు, విలక్షణమైన రాజకీయ శైలితో నిత్యం సోషల్ మీడియాలో, ప్రజల్లో హల్‌చల్ చేసే మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. తాజాగా ఓ కార్యకర్త జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, "ఖీూకు దూరమయ్యానని నన్ను మర్చిపోతున్నారు" అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీకి ఆయన గుడ్ బై చెప్పి, త్వరలోనే భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోబోతున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో ఈ కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ అగ్రనేతల వద్ద అత్యంత కీలక వ్యక్తిగా, పార్టీకి ప్రధాన బలంగా నిలిచిన మల్లారెడ్డి, అధికారం కోల్పోయిన తర్వాత కూడా చాలాకాలంపాటు ఆయన పార్టీలో చురుగ్గా ఉండేవారు. కానీ కొంతకాలంగా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆయన పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్ వైపు రావడం పూర్తిగా తగ్గించేశారు. కేటీఆర్, హరీశ్ రావు వంటి పార్టీ ముఖ్య నేతలు నిర్వహించే ప్రెస్ మీట్లు, కీలక సమావేశాల్లోనూ మల్లారెడ్డి మునుపటిలా యాక్టివ్‌గా కనిపించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ, చివరికి టీడీపీలో చేరేందుకు కూడా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం చాలా రోజులుగా నడుస్తోంది. తాజాగా "నేను బీఆర్ఎస్‌కు దూరమయ్యానని నన్ను దూరం పెడుతున్నారు" అంటూ నేరుగా కార్యకర్తల సమక్షంలో వ్యాఖ్యానించడం.. ఆయన పార్టీ మారడం ఖాయమనే సంకేతాలను ఇస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మల్లారెడ్డి కుటుంబం బీజేపీ వైపు చూస్తోందనడానికి మరో ప్రధాన కారణం.. ఆయన కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి ఇటీవల చేసిన కొన్ని ఆసక్తికర కామెంట్స్ కూడా ఉన్నాయి. ఆమె ఓ ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపించడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా, ఆమె బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి అక్కడ ఆ పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సహా కీలక నేతలతో భేటీ కావడం చర్చకు దారితీసింది. అయితే, ఇది కేవలం డిజిటల్ ఇండియా ఈవెంట్ గురించిన భేటీ అని, రాజకీయ ప్రాధాన్యత లేదని ఆమె వివరణ ఇచ్చినప్పటికీ ఊహాగానాలు మాత్రం ఆగలేదుప్రస్తుతం మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇద్దరూ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. అయితే, భవిష్యత్తులో రాబోయే మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకుని మల్లారెడ్డి ఫ్యామిలీ ఒక పెద్ద స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. తమ కుటుంబానికి రాబోయే రోజుల్లో ఒక పార్లమెంటు నియోజకవర్గంతో పాటు అందులోని నాలుగు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలనే షరతుపై అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ అధిష్టానాల నుంచి గట్టి హామీ పొందే ప్రయత్నాల్లో మల్లారెడ్డి ఫ్యామిలీ ఉన్నట్లు పొలిటికల్ కారిడార్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మల్లారెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా "నన్ను మర్చిపోతున్నారు" అంటూ సానుభూతి కార్డ్ ప్లే చేశారా? లేక నిజంగానే బీఆర్ఎస్ శ్రేణులు తనను దూరం పెట్టడం వల్లే ఆవేదనతో అన్నారా? అనేది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, మల్లారెడ్డి తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపబోతున్నాయనేది మాత్రం స్పష్టమవుతోంది.

# 'ఈఎఫ్‌ల సేకరణ, ఫారాల డిజిటైజేషన్ వేగవంతం చేయాలి'

## బీఎల్‌వోలకు ఆర్‌డీఓ మధు సూచన

చుంచుపల్లి, జూలై 07 : చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కొత్తగూడెం ఆర్‌డీఓ, ఈఆర్‌వో మధు ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్‌లు) సకాలంలో సేకరించి, వాటి డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డీఓ సూచించారు. ప్రతి ఓటరుని చేరుకుని ఫారాల సేకరణను వేగవంతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి తాసీల్దార్ నాగరాజు, విద్యానగర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్ దివాకర్ టీఎస్

ఎర్రుపాలెం, జూలై 07 : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సహకారంతో అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం తాసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వద్ద ఉన్న ఓటర్ల వివరాలను సంబంధిత బీఎల్‌ఓలకు అందజేసి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అవగాహన కల్పిస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## ఇండోనేసియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్.. విదేశాల్లో ఏర్పాటుకానున్న రెండో ఐఐఎం




ఇండోనేసియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్ ఏర్పాటుకానుంది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం వెల్లడించారు. ప్రస్తుతం మోదీ ఇండోనేసియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇండోనేసియా ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో మోదీ మాట్లాడుతూ “ఇరు దేశాల మధ్య ఏఐ, టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ వంటి టెక్నాలజీలో యువతకు సహకారానికి ఈ రోజు ఇండోనేసియా, ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల మధ్య స్టార్టప్‌ల సహకారాన్ని కూడా ప్రారంభించబోతున్నాం. ఇండియాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ ఐఐఎం బెంగళూరు క్యాంపస్‌ను ఇండియాలో ప్రారంభించబోతున్నాం” అని అన్నారు. ఐఐఎంలకు సంబంధించి విదేశాల్లో ప్రారంభించబోతున్న రెండో క్యాంపస్ ఇది. గతంలో ఐఐఎం అహ్మదాబాద్ క్యాంపస్‌ను దుబాయ్‌లో ఏర్పాటు చేశారు. ఐఐఎంలతోపాటు ఐఐటీ క్యాంపస్‌లు కూడా కొన్ని విదేశాల్లో ఉన్నాయి. ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లు టాంజానియాలోని జాంజిబర్‌లో ఉండగా, ఐఐటీ ఢిల్లీ క్యాంపస్ అబుదాబిలో 2024లో ప్రారంభమైంది. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రకారం.. ఐఐఎంలలో ఐఐఎం అహ్మదాబాద్ మొదటి స్థానంలో ఉండగా, ఐఐఎం బెంగళూరు రెండో స్థానంలో ఉంది. క్యాట్ స్కోర్ ఆధారంగా ఐఐఎంలలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. సాధారణంగా క్యాట్ పరీక్ష నవంబర్ చివరి వారంలో జరుగుతుంది. క్యాట్ నోటిఫికేషన్ జూలైలో విడుదలై, ఆగష్టులో ముగుస్తుంది. బ్యాచిలర్ డిగ్రీ పొంది, కనీసం 50 శాతం మార్కులున్న వారు ఐఐఎంలలో ప్రవేశానికి అర్హులు. రిజర్వేషన్ కేటగిరీల వారికి 45 శాతం మార్కులు వస్తే చాలు. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ విభాగాలకు చెందిన విద్యార్థులకు ఫీజు రూ.1,300 కాగా, ఇతరులకు రూ.2,600

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు’
### అర్వపల్లి ఎస్ఐ మధు నాయుడు




అర్వపల్లి, జూలై 07 : అర్వపల్లి మండల కేంద్రంలోని వై జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని ఎస్ఐ మధు నాయుడు అన్నారు. మంగళవారం రెండు జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలు, రోడ్డుకు అడ్డంగా ఉంచిన వస్తువులు, అక్రమంగా నిలిపిన వాహనాలను పోలీసులు తొలగించారు. అలాగే పండ్లు, పూల వ్యాపారులు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులు, ఇతర వ్యాపారులు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అలాగే రహదారిని ఆక్రమించకుండా వ్యాపారాలు నిర్వహించడం, రోడ్డుపై వాహనాలు నిలిపివేయకుండా ఉండడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఇకపై ఎవరైనా ఈ విషయాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేటీఆర్ కుమారుడు హిమాన్షుకు గాయం..
### త్వరలోనే కోలుకుంటారని ట్వీట్!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ కుమారుడు హిమాన్షు రావు నిన్న సాయంత్రం ఒక చిన్న క్రీడా గాయానికి  గురయ్యారు. ఈ విషయంపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారుహిమాన్షుకు స్వల్ప గాయం మాత్రమే అయిందని, ప్రస్తుతం అతనికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందుతోందని కేటీఆర్ తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే ఆయన పూర్తిగా కోలుకుని, మళ్లీ సాధారణ స్థితికి వస్తారని పేర్కొన్నారు. హిమాన్షు ఆరోగ్యంపై ఆందోళనతో ఫోన్లు, మెసేజ్‌లు చేసి తమపై ప్రేమ, అభిమానాన్ని చాటుకున్న ప్రజాప్రతినిధులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కేటీఆర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



# వయనాడ్‌లో బీభత్సం..
### కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి.. శిథిలాల కింద చిక్కుకున్న పలువురు

న్యూ ఢిల్లీ,  కేరళలోని వయనాడ్ జిల్లాలో దారుణ ప్రమాదం జరిగింది. టన్నెల్ వద్ద కొండ చరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు మరణించారు. మట్టిదిబ్బల కింద మరికొందరు చిక్కుకున్నారు. ఈ ఘటన కేరళలోని వయనాడ్ జిల్లా, మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద మంగళవారం జరిగింది. స్థానిక మీనాక్షి బ్రిడ్జి వద్ద ఒక టన్నెల్ కోసం తవ్వాలు, నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఆ మట్టిదిబ్బలు, రాళ్ల కింద పలువురు చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురు మరణించారు. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్,





రెస్క్యూ బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ఘటనపై కేరళ సీఎం వీడీ సతీషన్ కూడా స్పందించారు. వయనాడ్ జిల్లా అధికారులతో మాట్లాడారు. తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించి బాధితుల్ని కాపాడాలని, వ్యవస్థల్ని సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సహాయక చర్యల్ని పర్యవేక్షించాల్సిందిగా మంత్రులు ఏపీ అనిల్ కుమార్, టీ సిద్ధిఖ్‌లను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇక్కడ టన్నెల్ నిర్మాణ పనుల్ని సోమవారం నుంచే నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో గడిచిన 24 గంటల్లో 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల కారణంగానే ఈ కొండచరియలు విరిగిపడి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. ఘటనా స్థలం వద్ద ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్స్ రాకముందే స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.ఆరుగురిని రక్షించారు. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, మిగిలిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల పలు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల స్తానికంగా నివసించే వారి భద్రత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇండ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. పోలీసులతోపాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొ?ంటున్నాయి.

## సింగూర్ ఔట్.. ముఖర్జీ ఇన్.. బెంగాల్ పాఠ్యపుస్తకాల్లో కీలక మార్పు.. సీఎం సూచన..





పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి రాష్ట్ర పాఠ్యపుస్తకాల విషయంలో కీలక ప్రతిపాదన చేశారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం, దేశానికి ఆయన చేసిన సేవలను పాఠశాల సిలబస్‌లో చేర్చాలని సూచించారు. అదే సమయంలో సింగూర్ ఉద్యమానికి సంబంధించిన పాఠాలను సిలబస్ నుంచి తొలగించాలని కూడా అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయికోల్‌కతాలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సువేందు మాట్లాడారు. ‘సిలబస్‌ను రాజకీయ నాయకులు నిర్ణయించరు. కానీ ప్రజాప్రతినిధిగా నేను ఒక ప్రతిపాదన చేయవచ్చు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, పశ్చిమ బెంగాల్ ఏర్పాటులో ఆయన పాత్ర, అవిభాజ్య భారతదేశంపై ఆయన ఆలోచనలు, పార్లమెంట్ ప్రసంగాలు, కేంద్ర మంత్రిగా, కలకత్తా విశ్వవిద్యాలయానికి వీసీగా ఆయన అందించిన సేవలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది’ అని సువేందు పేర్కొన్నారు’2008లో టాటా మోటార్స్ నానో కారు ప్రాజెక్టు సింగూర్ నుంచి వెళ్లిపోవడానికి దారితీసిన ఉద్యమానికి సంబంధించిన అంశాలు పాఠ్యపుస్తకాల్లో ఉండాల్సిన అవసరం లేదు. అయితే తుది నిర్ణయం సిలబస్ కమిటీదే. నేను కేవలం ప్రతిపాదన మాత్రమే చేస్తున్నాను’ అని సువేందు స్పష్టం చేశారు.టాటా మోటార్స్ నానో కార్ల తయారీ కర్మాగారం కోసం 2006-08 మధ్య బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని సింగూర్‌లో సుమారు 997 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. దీనిని వ్యతిరేకిస్తూ రైతులు, స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న మమతా బెనర్జీ ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారురైతుల భూములను తిరిగి ఇవ్వాలంటూ మమత నిరాహార దీక్షలు, ర్యాలీలు నిర్వహించారు. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో 2008 అక్టోబర్‌లో టాటా మోటార్స్ సంస్థ నానో కార్ల తయారీ పరిశ్రమను సింగూర్ నుంచి తరలించింది. ఈ ఉద్యమం ద్వారా మమతా బెనర్జీకి భారీ ప్రజాదరణ లభించింది. అనంతరం 2011లో ఆమె పార్టీ 34 ఏళ్ల వామపక్ష పాలనకు ముగింపు పలికి అధికారంలోకి వచ్చింది. తన ఆధ్వర్యంలో జరిగిన పోరాటాన్ని మమత పాఠ్యపుస్తకాల్లో చేర్చారు. విశేషమేమిటంటే.. ప్రస్తుత సీఎం సువేందు అధికారి ఆ ఉద్యమంలో మమతకు ముఖ్య అనుచరుడిగా  ఉన్నారు.

## సీఎం విజయ్‌కి మద్రాసు హైకోర్టు నోటీసులు

తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున సాధించిన విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని హైకోర్టు పిటిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సాంకేతిక ప్రక్రియ పూర్తయిన తర్వాత సీఎం విజయ్, మంత్రి ఆదవ్ అర్జునకు 3 వారాల గడువిస్తూ రిజిస్ట్రీ నోటీసులు జారీ చేయనున్నారు.ఎన్నికల పిటిషన్ల విచారణను అత్యంత వేగంగా.. ఆరు నెలలలోపే పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. కాగా, నామినేషన్ అఫిడవిట్‌లో పెండింగ్ కేసుల వివరాలు దాచారని, ఎన్నికల ఖర్చులను పూర్తిగా చూపలేదని విజయ్‌పై డీఎంకే అభ్యర్థి ఇనిగో ఇరుదయరాజ్ ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో చట్ట విరుద్ధంగా చిన్నపిల్లలను ఉపయోగించుకున్నారంటూ ఇనిగో తన పిటిషన్‌లో ప్రస్తావించారు. విజయ్ విజయాన్ని రద్దు చేసి తనను విజేతగా ప్రకటించాలని, అలాగే తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ ఉపఎన్నికపై స్టే విధించాలని డీఎంకే అభ్యర్థి ఇనిగో కోరారు.



## సిరియా రాజధానిలో పేలుళ్లు.. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రన్ సురక్షితం



డమస్కస్: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రన్ ప్రస్తుతం సిరియా పర్యటనలో ఉన్నారు. అయితే ఆయన డమస్కస్‌లోని ఫోర్ సీజన్స్ హోటల్‌లో బస చేస్తున్నారు. ఆ హోటల్ ముందు ఇవాళ బాంబు పేలుళ్ల ఘటన చోటుచేసుకున్నది. సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్ షరాను కలిసేందుకు అధ్యక్ష కార్యాలయంలోకి మాక్రన్ వెళ్లిన తర్వాత ఆయన బస చేస్తున్న హోటల్ వద్ద పేలుడు ఘటన జరిగడం శోచనీయం. ఈ ఘటనలో 18 మంది గాయపడ్డారు. దాంట్లో నలుగురు పోలీసులు కూడా ఉన్నాయి. రెండు దేశాల మధ్య చర్చలు చేపట్టేందుకు మాక్రన్ పలు దేశాల్లో పర్యటిస్తున్నారు.సోమవారం సిరియా చేరుకున్న ఆయన.. ఆ తర్వాత టర్కీలో జరిగే నాటో సమావేశాలకు వెళ్లనున్నారు. ఫోర్ సీజన్స్ హోటల్ ముందు రెండు ప్రదేశాల్లో పేలుళ్ల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రన్ పర్యటనలో ఎటువంటి మార్పు ఉండబోదని ఎలిసీస్ ప్యాలెస్ తన ప్రకటనలో పేర్కొన్నది. ఫోర్ సీజన్స్ హోటల్ వద్ద జరిగిన పేలుళ్లకు చెందిన వీడియోలు, ఇమేజ్‌లు వైరల్ అవుతున్నాయి. భారీ స్థాయిలో మంటలు, సొగ కమ్ముకున్నది.సిరియా ప్రెసిడెంట్ అల్ షరా .. మాక్రన్‌కు స్వాగతం పలికారు. పేలుళ్లు జరిగిన సమయంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు హోటల్‌లో లేరని తెలిసింది. బాషర్ అల్ అసద్ పాలన ముగిసిన తర్వాత యూరోప్ దేశ ప్రతినిధి సిరియాకు వెళ్లడం ఇదే  తొలిసారి.

## రాముడి కానుకలన్నీ సేఫ్.. స్పష్టం చేసిన రామ్ మందిర్ ట్రస్ట్



లఖ్‌నవూ, జులై 7: అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కానుకలన్నీ భద్రంగా ఉన్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. మార్చి 31, 2026 నాటికి ట్రస్ట్ ఆధీనంలో 32.259 కేజీల బంగారం.. 1,518.925 కేజీల వెండి వస్తువులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించింది. విరాళాల చోరీ వివాదం నేపథ్యంలో రామాలయ ట్రస్ట్ కానుకల లెక్కలు తేల్చింది. మాయమయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగిన బంగారు రామచరితమానస్, వజ్రాల నెక్లెస్, వెండి పాదుకలను ట్రస్ట్ సభ్యులు మీడియా సమక్షంలో ప్రదర్శించారు.ప్రతి కానుకకూ దాత వివరాలతో సహా రికార్డులు ఉన్నాయని ట్రెజరర్ స్వామి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. ఏటా స్వతంత్ర సీఏ సంస్థతో భౌతిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు ఇచ్చిన 849 కేజీల వెండి వస్తువులను భారత ప్రభుత్వ మింట్ ద్వారా కరిగించి, శుద్ధి చేసి భద్రపరిచామని గోవింద్ పేర్కొన్నారు.కాగా, విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రాలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తాత్కాలిక జనరల్ సెక్రటరీగా కృష్ణ మోహన్‌ను నియమించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సీఈఓ నియామకానికి నిర్ణయం తీసుకుంది. సిట్ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని, తప్పు చేసిన వారిని వదిలేది లేదని ట్రస్ట్ స్పష్టం చేసింది.

## కాక్రోచ్ జనతా పార్టీకి భారీ ఊరట.. ‘ఎక్స్’ అకౌంట్‌ను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జులై 7: ఢిల్లీ హైకోర్టులో కాక్రోచ్ జనతా పార్టీకి (అఏఖ) పెద్ద ఊరట లభించింది. వివాదాస్పద కారణాల వల్ల గతంలో నిలిపివేసిన ఆ పార్టీ అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ ఖాతాను తక్షణమే పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నీట్ పరీక్ష ముగిసిన నేపథ్యంలో, ఈ అకౌంట్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది. నీట్ ఎగ్జామ్స్ పూర్తయిన ప్రస్తుత తరుణంలో, సదరు పార్టీ సోషల్ మీడియా ఖాతాను ఇంకా హోల్డ్‌లో ఉంచడం లేదా నిషేధాన్ని కొనసాగించడంలో ఎలాంటి అర్థం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. పరీక్షల నిర్వహణ సమయంలో శాంతిభద్రతలు లేదా ఇతర సాంకేతిక కారణాల దృష్ట్యా ఆంక్షలు విధించినప్పటికీ, ఇప్పుడు వాటిని పొడిగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఉత్తర్వులతో కాక్రోచ్ జనతా పార్టీ (అఏఖ) శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మరో 24 నుంచి 48 గంటల్లో సీజేపీ అధికారిక ‘ఎక్స్’ హ్యాండిల్ తిరిగి యాక్టివేట్ అయ్యే అవకాశం ఉంది.



# మావిగన్ పై కేడర్ లో సందిగ్ధత

కర్నూలు జూలై 7,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని అంశం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదేళ్ల పాటు మూడు రాజధానుల నినాదంతో గందరగోళానికి తెరలేపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. తాజాగా జూలై 2026 లో సరికొత్తగా మావిగన్ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కోస్తా అర్బన్ కారిడార్ అజెండాను తెరపైకి తెచ్చారు. వచ్చే ఎన్నికల్లో మావిగన్ వర్సెస్ అమరావతి అనేదే తమ పార్టీ ప్రధాన ఎన్నికల ఎజెండా అని, దీనిని మేనిఫెస్టోలో కూడా పెడతామని జగన్ స్వయంగా ప్రకటించారు. అయితే, ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. అధినేత ఇంత పెద్ద పొలిటికల్ బాంబు పేల్చినా, అనుబంధ మీడియా, సోషల్ మీడియా వింగ్ , పార్టీ సీనియర్ నేతలు దీనికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి ఒకరిద్దరు మినహా మిగిలిన నేతలెవరూ ఈ టాపిక్‌ను ఓ రేంజ్‌లో జనాల్లోకి తీసుకెళ్లడానికి ఉత్సాహం చూపించడం లేదు. మొదటి ప్రధాన కారణం.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరుగుతుందనే భయం. గతంలో జగన్ మూడు రాజధానుల నినాదం ఎత్తుకున్నప్పుడు విశాఖపట్నానికి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూలుకు జ్యుడీషియల్ క్యాపిటల్ అన్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లోని నేతలు, కేడర్ మా ప్రాంతానికి రాజధాని వస్తోంది అని గర్వంగా ప్రచారం చేసుకున్నారు. కానీ ఇప్పుడు జగన్ ప్రతిపాదిస్తున్న మావిగన్ పూర్తిగా కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోకి వస్తుంది. ఇప్పుడు గనుక వైసీపీ సోషల్ మీడియా దీనిని విపరీతంగా ప్రమోట్ చేస్తే.. మరి విశాఖ, కర్నూలు పరిస్థితి ఏంటి? ఉత్తరాంధ్ర, రాయలసీమలను జగన్ వదిలేశారా?" అని కూటమి శ్రేణులు కౌంటర్ అటాక్ చేయడం ఖాయం. ఈ రీజినల్ సెంటిమెంట్ దెబ్బతింటుందనే భయంతోనే ఆయా జిల్లాల వైసీపీ నేతలు ఈ టాపిక్‌ను ముట్టుకోవడానికే భయపడుతున్నారు.ఇటీవల కేంద్ర పార్లమెంట్ 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం ద్వారా అమరావతిని ఏకైక రాజధానిగా అధికారికంగా గెజెట్‌లో పొందుపరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో చట్ట విరుద్ధంగా మళ్లీ కొత్త కారిడార్ల పేరుతో రాజధానిని మారుస్తామనే భ్రమలు కల్పిస్తే.. న్యాయపరంగా పార్టీ మళ్లీ డిఫెన్స్‌లో పడుతుందని వైసీపీ అంతర్గత వర్గాలు భావిస్తున్నాయి. ఒకవైపు అమరావతిలో ప్రపంచ బ్యాంకు నిధులతో పనులు పరుగులు పెడుతుంటే, సామాన్య ఓటర్లు కూడా మళ్లీ రాజధాని మార్పుల గందరగోళాన్ని కోరుకోవడం లేదు. అందుకే, సోషల్ మీడియాలో ఈ టాపిక్‌ను ఎక్కువగా కెలికితే.. నెటిజన్ల నుండి పాజిటివ్ రెస్పాన్స్ కంటే నెగటివ్ ట్రోలింగ్ ఎక్కువ వచ్చే ప్రమాదం ఉందని ఐటీ సెల్ వ్యూహాత్మకంగా సైలెంట్ అయిపోయింది.అధికార కూటమి ఈ ప్రతిపాదనను తిప్పికొడుతున్న తీరు కూడా వైసీపీని ఆత్మరక్షణలో పడేసింది. మంత్రి లోకేష్, అచ్చెన్నాయుడు వంటి నేతలు జగన్ మూడు రాజధానులు డెవలప్ చేసింది నిజమే.. కానీ అవి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలు అంటూ ఘాటుగా కౌంటర్లు ఇస్తున్నారు. జగన్ మాట మార్చే నైజాన్ని ఎండగడుతూ.. 2014లో అమరావతికి జై కొట్టారు, 2019లో మూడు రాజధానులు అన్నారు, ఇప్పుడు 2026లో మావిగన్ అంటున్నారు.. అసలు జగన్‌కు ఒక స్థిరమైన ఆలోచన ఉందా అని టీడీపీ సోషల్ మీడియా వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైకాపా కేడర్ నీళ్లు నములుతోంది. జగన్ మోహన్ రెడ్డి 'మావిగన్' అనే కొత్త అజెండాను ప్రకటించింది కేవలం అమరావతిలో జరుగుతున్న భారీ అభివృద్ధి, పెట్టుబడుల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి మాత్రమేనని క్షేత్రస్థాయి నేతలు భావిస్తున్నారు. పైగా, వచ్చే ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండటంతో.. అప్పుడే ఈ నినాదాన్ని జనంలోకి తీసుకెళ్లి 'క్యాపిటల్ సెంటిమెంట్'ను పాడుచేసుకోవడం కంటే, ప్రస్తుతానికి హోల్డ్‌లో పెట్టడమే మంచిదనే అంతర్గత వ్యూహంతోనే వైసీపీ మీడియా, సోషల్ మీడియా దీనిని పెద్దగా పట్టించుకోనట్లు నటిస్తున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే, అధినేత విసిరిన 'మావిగన్' బాణం.. సొంత పార్టీలోనే పట్టు కోల్పోయి, కేవలం తాడేపల్లి ప్రెస్ మీట్లకే పరిమితమైపోయిందని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు.

## పవన్ తో ఆశా ఆశలు



విజయవాడ జూలై 7, ఏపీ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి ప్రత్యేక స్థానం. 1988లో వంగవీటి మోహన్ రంగ చనిపోయారు. ఇప్పటికీ ఆయన పేరు రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. కాపుల ఆశాజ్యోతి గా రంగాను అభివర్ణిస్తారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో విజయవాడ వేదికగా అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేశారు. అయితే ఆయన మరణానికి సంబంధించి నిందితులను గుర్తించలేకపోయాయి ప్రభుత్వాలు. కానీ రాజకీయంగా కాపుల కోసం ఆయన పేరును ప్రతి ఎన్నికల్లోను వినియోగిస్తుంటారు. తాజాగా ఆయన జయంతి జరగగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులు అర్పించారు. దీనిపై రంగ కుమార్తె ఆశా కిరణ్ స్పందించారు. పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు చెబుతూనే త్వరలో ఆయనను కలుస్తానని చెప్పుకొచ్చారు.కొద్దిరోజుల కిందట ఏపీలో రంగారాధ మిత్రమండలి పూర్వ వైభవం కోసం ఆశాకిరణ్ ఎంట్రీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు కూడా చేశారు. త్వరలో పొలిటికల్ ఎంట్రీ ఉంటుందన్న ప్రచారం కూడా జరిగింది. అయితే ఇప్పుడు తాజాగా ఆమె జనసేనలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభం అయింది. దానికి కారణం లేకపోలేదు. రంగా జయంతి నాడు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నివాళులు అర్పించేసరికి కృతజ్ఞతలు చెప్పారు. త్వరలో పవన్ కళ్యాణ్ ను కలిసి రంగా ఆశయాలకు సంబంధించి కొన్ని అంశాలను చర్చిస్తానని చెప్పుకొచ్చారు. ప్రధానంగా కృష్ణాజిల్లాకు వంగవీటి మోహన్ రంగ పేరు, రంగా పుష్కర్ ఘాట్ ఏర్పాటు వంటి వాటిపై చర్చించేందుకు త్వరలో ఆమె పవన్ కళ్యాణ్ ను కలవనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆమె జనసేనలో చేరిక కోసమే ఈ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.వంగవీటి మోహన్ రంగా మరణం అనంతరం ఆయన రాజకీయ వారసుడిగా కుమారుడు రాధాకృష్ణ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. 2004లో కాంగ్రెస్ పార్టీ ద్వారా అసెంబ్లీకి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తరువాత ప్రజారాజ్యం పార్టీలో చేరారు. అక్కడ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి.. ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా పని చేశారు. జగన్మోహన్ రెడ్డితో విభేదించి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. త్వరలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. ఇంతలోనే ఆశాకిరణ్ జనసేనలో చేరుతారని తెలుస్తోంది. ప్రస్తుతం కాపుల చుట్టూ వైసిపి రాజకీయం చేస్తోంది. అందుకే టిడిపిలో రాధాకృష్ణకు.. జనసేనలో ఆశా కిరణ్ కు ప్రాధాన్యం కల్పించడం ద్వారా చెక్ చెప్పాలన్నది చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆలోచనగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## ఉమాకు ఈ సారైనా...



విజయవాడ, జూలై 7, (న్యూస్ పల్స్)గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుండగా, ఈసారి అయినా మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావుకు అవకాశం దక్కుతుందా అనే చర్చ జోరందుకుంది. గత ఎన్నికల్లో కూటమి సమీకరణాల కారణంగా మైలవరం అసెంబ్లీ సీటును వసంత కృష్ణప్రసాద్ కోసం త్యాగం చేసిన ఉమా.. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సరైన గుర్తింపు కోసం వేచి చూస్తున్నారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్లకు చంద్రబాబు ఈసారి న్యాయం చేస్తారనే నమ్మకంతో ఉమా అనుచరులు ఈ గవర్నర్ కోటా రేసుపై భారీ ఆశలు పెట్టుకున్నారు.అయితే, ఈ స్థానాల భర్తీ విషయంలో చంద్రబాబు నాయుడు ముందు అనేక సమీకరణాలు ఉన్నాయి. ఇప్పటికే ఒక స్థానానికి సీనియర్ నేత వర్ల రామయ్య పేరు బలంగా వినబడుతుండగా.. మిగిలిన ఏకైక స్థానం కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. పిఠాపురం సీటును పవన్ కళ్యాణ్ కోసం వదులుకున్న ఎస్.వి.ఎస్.ఎన్. వర్మతో పాటు వంగవీటి రాధా, మహాసేన రాజేష్ వంటి నేతలు కూడా అధిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.రెండు స్థానాలు మాత్రమే ఖాళీగా ఉండటం వల్ల, సామాజిక మరియు ప్రాంతీయ సమతుల్యతను (ముఖ్యంగా రాయలసీమ లేదా బీసీ నేతలకు ప్రాధాన్యత) దృష్టిలో ఉంచుకుంటే ఉమాకు ఈసారి కూడా నిరాశే ఎదురవుతుందా అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేవినేని ఉమా పేరును చంద్రబాబు పరిశీలిస్తారా, లేదా భవిష్యత్తులో రాబోయే ఇతర కోటా.. స్థానిక సంస్థలు లేదా అసెంబ్లీ ఎమ్మెల్సీ స్థానాల్లో సర్దుబాటు చేస్తారా అనేది సస్పెన్స్‌గా మారింది. పార్టీ కోసం ఏళ్ల తరబడి శ్రమించిన ఉమాకు ఈసారి పెద్దల సభలో అవకాశం కల్పిస్తే కృష్ణా జిల్లా క్యాడర్‌లో కొత్త ఉత్సాహం వస్తుందని ఆయన వర్గం భావిస్తోంది. మరికొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రెండు స్థానాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## వైసీపీలో చీలిక ప్రకంపనలు

విజయవాడ, జూలై 7, ఏపీలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీలో చీలిక రానుందా? ఆ పార్టీ నాయకులు చీలిపోవడమో.. లేక కూటమిలోని ఓ పార్టీలో చేరిపోవడమో ఖాయంగా కనిపిస్తోందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. నాయకుల మాటకు విలువ లేకపోవడం.. వారు చెప్పింది ఆలకించే స్థాయిలో జగన్ ఇంకా కనిపించక పోవడం.. వంటివి పెద్ద ఎత్తున చర్చకు వస్తున్నాయి. దీంతో ఇప్పుడు సీనియర్ల నుంచి జూనియర్ల వరకు తమకు అనుకూలంగా ఉన్న పార్టీలవైపు దృష్టి పెడుతున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే.. వైసీపీ చీలిక దిశగా అడుగులు వేయడం ఖాయమని అంటున్నారు.వాస్తవానికి పార్టీల్లో భిన్నాభిప్రాయాలు ఉండడం సహజమే. కానీ, కీలకమైన ప్రజల కోణంలో చూసినప్పుడు.. నాయకుల వాదనను కూడా పార్టీలు పట్టించుకోవాలి. ఉదాహరణకు.. పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని వెనుకేసుకు వచ్చారు. ఇలా వద్దని పార్టీ నాయకులు కోరారు. ఆమె వినిపించుకోలేదు. ఫలితంగా పార్టీ ఓడిపోవడమే కాదు.. ఇప్పుడు పార్టీ నేతలు కూడా.. ఆమెను వదిలేసి వెళ్లిపోతున్నారు. ఇక, పార్టీనే మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.అదేవిధంగా తమిళనాడులో అన్నాడీఎంకే.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడాన్ని ఆ పార్టీ నాయకులు సహించలేదు. కానీ, నాయకుల మాటను పళని స్వామి వినిపించుకోలేదు. ఫలితంగా గెలిచే పార్టీ కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేక పోయింది. ఇలా.. నాయకుల మాట వినిపించుకోని పార్టీలు దేశంలో చీలిపోతున్నాయి.



చిందరవందరగా కూడా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వైసీపీలోనూ చీలిక దిశగా అడుగులు పడుతున్నాయన్న చర్చ జరుగుతోంది.గతంలో మూడు రాజధానులు సహా.. ప్రస్తుత మావిగన్ ప్రతిపాదన వంటివి వైసీపీ నాయకులు జీర్ణించుకో లేకపోతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరికి టికెట్ ఇస్తారో.. ఎవరిని మారుస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. అలానే.. తమకు ఏమాత్రం వాల్యూ లేకుండా చేస్తున్నారని సీనియర్లు వాపోతున్నారు. ఈ పరిణామాల క్రమంలోనే నాయకులు పక్క చూపులు చూస్తున్నారు.ఇక, కూటమి పార్టీల్లో బలోతపేతం కావాలని భావిస్తున్న.. బీజేపీ వీరిని చేర్చుకునేందుకు రెడీగా ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇలాంటి సమయం కోసం.. బీజేపీ ఎదురు చూస్తున్న పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా కనిపిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ నుంచి వచ్చేవారికి బీజేపీ ఎర్రతివాచీ పరిచినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఇక, వ్యక్తిగతంగా నాయకులకు ఎలానూ బలం ఉంటుంది. సో.. అలాంటి వారు ఇక, జగన్‌పై తిరుగుబాటు చేయడం ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. వచ్చే వారం పదిరోజుల్లో ఏదైనా జరగొచ్చని.. వైసీపీకి చెందిన నాయకుడు ఒకరు నర్మగర్భ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ఈ సారి డిఫరెంట్ గా చంద్రబాబు

తిరుపతి, జూలై 7 సీఎం చంద్రబాబు ప్రజలకు మరింత చేరువయ్యేలా వ్యవహరిస్తున్నారు. ఎవరో రావాలి.. ఏదో చెప్పాలి.. అని ఎదురు చూడకుండా.. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన ఆయన.. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా తనసొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు తీసుకున్నారు.మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం వచ్చిన చంద్రబాబు శనివారం నేరుగా ప్రజలతో మమేకమయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా సీఎంతో భేటీ అయ్యేందుకు వచ్చారు. అయితే.. వారిని హాల్‌లోనే కూర్చోబెట్టిన సీఎం.. అప్పటికే బయట వేచి ఉన్న ప్రజలను కలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. సమస్యలు తెలుసుకున్నారు. అలానే.. స్వర్ణ కుప్పం ప్రాంత అభివృద్ధిని వారికి వివరించారు. ప్రతి ఇంటికీ సోలార్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను చెప్పారు. విద్యుత్ వినియోగంలో సౌర విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.ఇక, వ్యక్తిగత సమస్యలను కూడా తెలుసుకున్న చంద్రబాబు పలువురికి అక్కడికక్కడ ఆర్థిక సాయం ప్రకటించారు. కొందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు అందించారు. ఇక, కుప్పం నియోజకవర్గంలోని గ్రామాల పరిధిలో అవలంభిస్తున్న నెట్ జీరో(వ్యర్థాల రహిత) వ్యవస్థను అడిగి తెలుసుకున్నారు. పలు ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ గురించి తెలుసుకున్నారు. అలానే విద్యుత్ వినియోగంతో నడిచే ఇండక్షన్ కుక్కర్లు, టెర్రస్ గార్డెనింగ్ వంటి వివరాలను పలువురు చంద్రబాబుకు చెప్పారు.మారుతున్న రాజకీయ వాతావరణం.. ప్రజల అభిరుచులకు అనుగుణంగా చంద్రబాబు తనను తాను మార్పు చేసు కుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా తన సొంత నియోజకవర్గంలో గతానికి భిన్నంగా ఆయన ఈ ఏడాది పలుమార్లు పర్యటించారు. ప్రతి ఒక్కరికీ చేరువ అవుతున్నారు. తద్వారా వైసీపీ వ్యూహాత్మక రాజకీయాలకు పరోక్షంగా చంద్రబాబు చెక్ పెడుతున్నారన్న వాదన వినిపిస్తోంది.

## విశాఖలో ట్రైయాంగిల్ పాలిటిక్స్..

విశాఖపట్టణం, జూలై 7 విశాఖ జిల్లాలో మంత్రి పదవిని ఆశిస్తున్న వారిలో సీరియస్ గా రేసులో ఉన్న వారిగా ఈ ముగ్గురు నేతల పేర్లను ప్రచారం చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణ ఈ శ్రావణ మాసం ఉండవచ్చు అని అంటున్నారు. దాంతో ఆగస్టు నెల అంటే దగ్గరలో ఉంది కాబట్టి మంత్రి పదవుల మీద ఆశపడుతున్న వారిలో వారి వర్గీయులలో చురుకుదనం పుడుతోంది అని అంటున్నారు. ఇక విశాఖ జిల్లాకు 2024లో మంత్రి పదవి దక్కలేదు అన్నది తెలిసిందే. ఆ మాటకు వస్తే వైసీపీ కూడా 2022 తరువాత జరిపిన విస్తరణలో విశాఖ జిల్లా భీమిలీకి చెందిన అవంతి శ్రీనివాస్ ని మంత్రి పదవి నుంచి తప్పించేసి అనకాపల్లికి చెందిన గుడివాడ అమర్నాథ్ కి ఇచ్చింది. అంతే కాదు మాడుగులకు చెందిన బూడి ముత్యాలనాయుడుకు కూడా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది. అలా విశాఖ జిల్లాకు గడచిన నాలుగేళ్ళుగా మంత్రి పదవి అన్నది లేకుండా పోయింది అని అంటున్నారుమరో మూడేళ్ళలో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి. దాంతో ఎన్నికల నాటికి విశాఖ జిల్లాను ముందంజలో నడిపించాల్సి ఉంది. అంతే కాదు అనేక కంపెనీల్ విశాఖ జిల్లాకు తరలి వస్తున్నాయి. వాటిని కో ఆర్డినేట్ చేసుకోవాల్సి ఉంది. ఇక రాజకీయ పరంగా చూసినా కూడా విశాఖ జిల్లా కీలకంగా మారుతోంది. జీవీఎంసీ ఏపీలోనే అత్యధిక వార్డులతో పెద్దదిగా మారబోతోంది. దానికి ఎన్నికలు కూడా జరగబోతున్నాయి. కూటమిని మళ్ళీ గెలిపించాలి అంటే విశాఖకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే అన్నది కూడా పెద్దగా వినిపిస్తోంది. దీంతో ఈసారి విశాఖ నుంచి మంత్రిని చూడబోతున్నారు అని అంటున్నారు. టీడీపీ ప్రభుత్వంలో విశాఖ నుంచి గంటా శ్రీనివాసరావు మంత్రిగా అయిదేళ్ల పాటు పనిచేశారు. జిల్లాలో పార్టీని అంతా కట్టుగా ఉంచారు, అన్ని విధాలుగా అండగా ఉన్నారు. ఆయన అనుభవం గట్టిగా చేసే రాజకీయం వ్యూహాత్మక వైఖరి అన్నీ చూసుకుంటే కూటమిలోని మూడు పార్టీల మధ్య కో ఆర్డినేషన్ తీసుకుని రావడమే కాకుండా జిల్లాలో అభివృద్ధికి కూడా కృషి చేస్తారు అని అంటున్నారు. ఆయన భీమిలీ నియోజకవర్గంలోనే ఎక్కువ కంపెనీలు వచ్చాయి. వాటి భూసేకరణ విషయంలో గంటా ఎక్కువగా చొరవ తీసుకుని భూసేకరణ సాఫీగా సాగేలా చూశారు. దాంతో ఆయన పేరు అయితే మంత్రి పదవి విషయంలో మారుమోగుతోంది అని అంటున్నారు. ఆయనకు ఇస్తేనే వైసీపీని కూడా గట్టిగా కట్టడి చేయగలరు అన్న అంచనాల మధ్య గంటా కాబోయే మంత్రి అని ఊహాగానాలు అయితే వినిపిస్తున్నాయి. ఇక ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా ఉన్న పల్లా శ్రీనివాసరావు సైతం లైన్ లో ఉన్నారని అంటున్నారు. ఆయన పట్ల టీడీపీ అధినాయకత్వం సుముఖంగా ఉందని చెబుతున్నారు. వివాదాలు లేని తీరు అందరినీ కలుపుకుని పోయే విధానం అన్నీ కూడా ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే కలసి వస్తుందని అంటున్నారు. ఇక బలమైన యాదవ సామాజిక వర్గం విశాఖ సిటీలో ఎక్కువగా ఉన్నారు, వారికి ఇప్పటిదాకా మంత్రి పదవి ఈ ప్రాంతంలో దక్కలేదు, దాంతో పల్లాకు ఈ పదవిని ఇవ్వడం ద్వారా ఆ బలమైన వర్గం మద్దతుని నూరు శాతం అందుకోవాలన్న వ్యూహం కూడా ఉందని అంటున్నారు. ఇలా అనేక లెక్కలు అనుకూలంగా ఉండడంతో పల్లా కి మంత్రి పదవి ఇస్తారు అని అంటున్నారు. దీని మీద కూడా ఊహాగానాలు బాగా వ్యాపిస్తున్నాయిమరో విశేషం ఏంటి అంటే బీజేపీ కూడా అనూహ్యంగా రేసులోకి రావడం. బీజేపీకి రెండు మంత్రి పదవులు ఇస్తారని ప్రచారంలో ఉంది. ఏపీలో బీజేపీ గెలిచింది ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు, రాయలసీమ నుంచి సత్యకుమార్ యాదవ్ కి బెర్త్ తొలి విడతలోనె ఇచ్చారు. ఇక విస్తరణలో కనుక రెండవ మంత్రి పదవి ఇస్తారు అని కచ్చితంగా వినిపిస్తున్న మాట. దాంతో. కోస్తాలో బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నా అక్కడ మంత్రులు అనేక మంది ఉన్నారు. పైగా సామాజిక ప్రాంతీయ సమీకరణలు అన్నీ చూసుకుంటే ఉత్తరాంధ్రకే ఎక్కువ చాన్స్ ఉందని అంటున్నారు. విశాఖ ఉత్తరం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ఆ పార్టీ సభా పక్ష నాయకుడిగా ఉన్న విష్ణు కుమార్ రాజుకు మంత్రి పదవి దక్కుతుందని ఊహాగానాలు అయితే వినిపిస్తున్నాయి. మంత్రి వర్గంలో క్షత్రియులకు చోటు లేదు కాబట్టి ఆ కోణంలో నుంచి చూసినా రాజు గారికి చాన్స్ ఉండొచ్చు అన్నది ఒక అంచనా. మొత్తానికి మిగిలిన వారు ఎంతో మంది ఆశపడుతున్నా ఈ ముగ్గురు పేర్లు విశాఖ జిల్లా నుంచి వినిపిస్తున్నాయి.

## రోడ్డు ప్రమాదం లో ఒకరి మృతి


మచిలీపట్నంమచిలీపట్నం?కత్తిపూడి 216 జాతీయ రహదారిపై పెడన సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగాయలంక సమీపంలోని దీనదయాళపురం గ్రామానికి చెందిన సంతోశ్రావు (47) మృతి చెందారు.సంతోశ్రావు పెడనలో రైల్వే ట్రాక్పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనుల వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి విధులు ముగించుకుని మంగళవారం ఉదయం తోటమూలలోని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఉదయం 5 గంటల సమయంలో పెడన సమీపంలో గుర్తుతెలియని వాహనం ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో సంతోశ్రావు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద తీవ్రతకు ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం 100 అడుగులకు పైగా ఈడ్చుకెళ్లినట్లు సమాచారం.సంఘటనా స్థలాన్ని పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. నాగేంద్రప్రసాద్, పెడన ఎస్సై జి. సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మృతుడు సంతోశ్రావుకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు పిల్లలు చదువుకుంటున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఎడమవైపు పడుకుని నిద్రపోతే ఏం జరుగుతుందో తెలుసా..?



ఎడమవైపు తిరిగి పడుకోవడం మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇది ఒక సరళమైన మార్పు అయినప్పటికీ, దీని వల్ల మన ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఎందుకు ఎడమవైపు తిరిగి పడుకోవడం ముఖ్యం? మన శరీరంలోని అనేక అవయవాలు ఎడమ వైపున ఉన్నాయి. ముఖ్యంగా గుండె ఎడమ వైపున ఉంటుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. "ఎవ్వరూ తగ్గట్లేదు- లోక్‌సభ నిరవధిక వాయిదా" ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది.లింఫాటిక్ వ్యవస్థ శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లింఫాటిక్ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. గర్భిణీ స్త్రీలు ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గర్భాశయానికి రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యమైన విషయాలు: ప్రతి ఒక్కరి శరీరం ఒకటి కాదు. కాబట్టి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల అందరికీ ఒకే రకమైన ఫలితాలు ఉండవు.ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే, నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం ఉన్నప్పటికీ, ఇది ఒక సమగ్రమైన ఆరోగ్య పద్ధతి కాదు. ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, తగినంత నిద్ర పోవడం వంటివి చాలా ముఖ్యం. ంటలవతీబితిబవఎవనిబి ముగింపు: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఇది ఒక సరళమైన మార్పు అయినప్పటికీ, దీని వల్ల మన ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. కాబట్టి, ఈ సరళమైన అలవాటును అలవర్చుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# పాము విషాన్ని తీసే మొక్క గురించి మీకు తెలుసా...?



పాము విషం అనేది పాములు తమ శత్రువులను చంపడానికి లేదా వేటాడటానికి ఉపయోగించే ఒక సంక్లిష్టమైన ప్రోటీన్ మిశ్రమం. ఇది పాము జాతి, ఆహారం మరియు నివాన స్థలం వంటి అనేక కారకాలపై ఆధారపడి విభిన్నంగా ఉంటుంది. అయితే ఈ రోజుల్లో ఆధునిక వైద్యం ద్వారా పాము కాటుకు చికిత్స అందిస్తున్నారు , కానీ గతంలో ఆకులతో పాము కాటుకు విరుగుడు అందించేవారు. పాము విషాన్ని తీసే మొక్క అనేది ఒక ప్రాచీన నమ్మకం. అనేక సంస్కృతులలో, వివిధ మొక్కలకు పాము విషానికి ప్రతివిషంగా పేరు ఉంది. అయితే, వైజ్ఞానికంగా నిరూపితమైన ఏ మొక్కనైనా పాము విషానికి ప్రత్యక్ష చికిత్సగా ఉపయోగించవచ్చని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. అయితే రెండు మొక్కలు మాత్రం పాము కాటు ప్రభావితాన్ని తగ్గిస్తాయి. బోడ కాకరకాయ మొక్కకు పాము విషాన్ని కంట్రోల్ చేసే సామర్థ్యం ఉంటుంది. ఈ మొక్క ఎక్కువగా వేడి, తేమతో కూడిన ప్రదేశాలలో మాత్రమే పెరుగుతుంది. బోడ కాకరకాయలు దొరికినప్పుడల్లా ఎక్కువసార్లు తింటూ ఉండాలి.అలాగే భారతీయ సంస్కృతిలో, నాగుపామును దేవుడిగా కూడా పూజిస్తారు. నాగుపాము విషానికి నాగదంతులను ప్రతివిషంగా భావిస్తారు. మరొక మొక్క, గరుడ ముక్కును కూడా పాము విషానికి ప్రతివిషంగా భావిస్తారు. అయితే వీటి వల్ల పూర్తిగా నయం అవుతుందని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. "చలికాలంలో అద్భుతం... ఈ పండు!" పాము కాటు వచ్చినప్పుడు చేయవలసినవి: పాము కాటు వచ్చిన వెంటనే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.పాము కాటు వల్ల కలిగే విషం శరీరంలో వేగంగా వ్యాపిస్తుంది కాబట్టి, ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం.కాటు వేసిన భాగాన్ని కదలకుండా ఉంచడం వల్ల విషం శరీరంలో వ్యాపించడం తగ్గుతుంది.పాము కాటుకు స్వయంగా చికిత్స చేయడానికి ప్రయత్నించవద్దు. ఇది ప్రమాదకరం. పైన పేర్కొన్న మొక్కల చిత్రాలు సూచనార్థకమైనవి. పాము కాటు వచ్చినప్పుడు, ఈ మొక్కలను ఉపయోగించడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉంటుందని భావించవద్దు.పాము విషాన్ని తీసే మొక్క అనేది ఒక పురాణం మాత్రమే. పాము కాటు వచ్చినప్పుడు, తక్షణ వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.

# వేగంగా బరువు తగ్గేందుకు వాటర్ థెరపీ.. ఇలా ట్రై చెయ్యండి!

బరువు తగ్గడం కోసం చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే బరువు తగ్గడంలో నీళ్లు ఎంతగానో దోహదం చేస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. నీళ్లు అధికంగా తాగడం వల్ల బరువు తగ్గుతారని చెబుతున్నారు. అయితే నీళ్ళని ఏ విధంగా తాగాలి? ఏ విధంగా నీటిని తాగితే మనం బరువును తగ్గించుకోగలుగుతామో ఒకసారి చూద్దాం. నీళ్ళను ఇలా తాగితే బరువు తగ్గుతారు మనకు ఆకలి అనిపించిన ప్రతిసారి శరీరం ఆహారాన్ని తీసుకోవాలని సూచించినట్టు కాదు. ఆకలిగా అనిపించినప్పుడు ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల ఎటువంటి క్యాలరీలు లేకుండా కడుపు నిండినట్టుగా ఉంటుంది. ఇది ఆకలిని అణిచివేస్తుంది. శరీరానికి కావలసిన తక్షణ శక్తిని కూడా ఇస్తుంది. ఇలా నీళ్లను తాగడం వల్ల కొంతమేరకు బరువును తగ్గవచ్చు . "చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు!" ఇలా నీళ్ళు తాగితే ఎక్కువ ప్రయోజనం ఇక నీళ్లను అధికంగా తీసుకుంటే ఒంట్లో ఉన్న క్యాలరీలు కరుగుతాయి. మన జీవక్రియ సాఫీగా సాగడానికి ఇది ఒక వ్యాయామం లాంటిది అంతే కాదు నీళ్లను అధికంగా తీసుకోవడం వల్ల



మూత్రపిండాలలో ఉన్న మలినాలు బయటకు వెళతాయి. పొట్ట ఉబ్బరం, గ్యాస్ సమస్య, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే నీళ్లను ఎక్కువగా తీసుకునేవారు గోరువెచ్చని నీళ్లను తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కొవ్వు కరగాలంటే ఇలా చెయ్యాలి అయితే నీళ్ల స్థానంలో కూల్ డ్రింక్స్ వంటివి తీసుకుంటే మాత్రం మళ్లీ బరువు పెరుగుతారు. కాబట్టి వాటిని దూరం పెట్టడం మంచిది. ఇక శరీరంలో పెరిగిపోయిన కొవ్వును కరిగించాలంటే తరచూ కాస్త గోరువెచ్చని నీళ్లను తీసుకోవడం మంచిది. ఇలా చేస్తే మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. ఇక వ్యాయామం చేసినప్పుడు కూడా శరీరం డిహైడ్రేషన్ కు గురవుతుంది. రాష్ట్రంలో ఈ జిల్లాలో రెండు రోజులు వర్షాలు । 5 నీళ్ళను ఎక్కువ తాగితే బోలెడు లాభాలు ఆ సమయంలో కూడా నీటిని తాగడం వల్ల మనకు కావలసిన తక్షణ శక్తి లభిస్తుంది. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల అవి లాలాజలాన్ని ఉత్పత్తి చేసి ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. మన శరీరం పోషకాలను గ్రహించేలా చేస్తాయి. మనం తాగే నీళ్లు మన రక్తంలో ఉండే చక్కర స్థాయిలను కూడా అదుపు చేస్తాయి. ఎక్కువగా చిరు తిండ్లు తినాలనే కోరికను నీళ్లు కంట్రోల్ చేస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "మూత్రపిండాలు సురక్షితంగా ఉంచే పండ్లు ఇవే!" నీళ్ళతో ఈ సమస్యలకు చెక్ స్వీట్స్ తినాలనే కోరికను నీళ్లు తగ్గిస్తాయి.

# టీ ని ఎక్కువగా మరిగించి తాగుతున్నారా? అయితే ఈ సమస్యలు తప్పవు!



టీ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి ఇష్టమైన పానీయం. ఇది చల్లని వాతావరణంలో వెచ్చదనాన్ని ఇస్తుంది. అయితే, టీని ఎక్కువగా మరిగించి తాగితే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. టీని సరైన పద్ధతిలో తయారు చేయకపోతే దానిలోని పోషకాలు నశించడమే కాకుండా కొన్ని హానికరమైన రసాయనాలు కూడా విడుదల అవుతాయి. ఎక్కువగా మరిగించిన టీ తాగడం వల్ల కలిగే సమస్యలను వివరంగా చూద్దాం.. 1. పోషకాలు నశించడం: టీ ఆకుల్లో థీఫ్లేవిన్స్, థీరుబిజిన్స్, పాలీఫెనాల్స్ వంటి ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, టీని ఎక్కువగా మరిగించడం వల్ల ఈ పోషకాలు నశించిపోతాయి. ముఖ్యంగా థీఫ్లేవిన్స్, థీరుబిజిన్స్‌గా మారిపోతాయి, ఇవి అంతగా ప్రభావవంతమైనవి కావు. "ఎవ్వరూ తగ్గట్లేదు- లోక్‌సభ నిరవధిక వాయిదా" 2. చేదు రుచి: టీని ఎక్కువగా మరిగిస్తే అది చేదుగా తయారవుతుంది. టీ ఆకుల్లో టానిన్లు ఉంటాయి. వీటిని ఎక్కువగా వేడి చేస్తే టీ చేదుగా మారుతుంది. ఈ చేదు రుచి వల్ల చాలా మంది టీ తాగడానికి ఇష్టపడరు. 3. జీర్ణ సమస్యలు: ఎక్కువగా మరిగించిన టీలో టానిన్లు అధికంగా ఉండటం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. టానిన్లు కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి, దీనివల్ల కడుపులో మంట, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా అల్సర్ ఉన్నవారు ఇలాంటి టీకి దూరంగా ఉండాలి. 4. పోషకాహార లోపం: ఎక్కువగా మరిగించిన టీని భోజనానికి ముందు లేదా వెంటనే తాగితే, ఆహారంలోని ఐరన్‌ను శరీరం గ్రహించడంలో ఆటంకం కలుగుతుంది. టానిన్లు ఐరన్‌తో కలిసి కరగని సమ్మేళనాలను ఏర్పరుస్తాయి, దీనివల్ల శరీరం ఐరన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదు. ఇది రక్తహీనతకు దారితీస్తుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "జగన్ ను చంద్రబాబే కాపాడుతున్నారా ? తిరుగులేని సాక్ష్యం..!" 5. నిద్రలేమి: టీలో కెఫైన్ ఉంటుంది. ఇది ఒక ఉత్తేజపరిచే పదార్థం. ఎక్కువగా మరిగించిన టీలో కెఫైన్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల నిద్రలేమి, ఆందోళన, గుండె దడ వంటి సమస్యలు వస్తాయి. రాత్రిపూట ఇలాంటి టీ తాగితే నిద్ర పట్టదు. 6. డీహైడ్రేషన్: టీ ఒక డైయూరెటిక్, అంటే ఇది శరీరం నుండి ఎక్కువ నీటిని బయటకు పంపుతుంది. ఎక్కువగా మరిగించిన టీని ఎక్కువగా తాగితే డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల శరీరం నీరసంగా, పొడిబారినట్లుగా అనిపిస్తుంది. 7. కడుపు నొప్పి మరియు వికారం: కొంతమందికి ఎక్కువగా మరిగించిన టీ తాగడం వల్ల కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు కూడా వస్తాయి. టానిన్లు కడుపులోని సున్నితమైన పొరను చికాకుపరచడం వల్ల ఇలా జరుగుతుంది. ఒతినెవ "నేటి రాశిఫలాలు: ఈ రోజు ఈ రాశుల వారు పట్టిందా బంగారమే.. వారిలో మీరున్నారా!" 8. దంత సమస్యలు: ఎక్కువగా మరిగించిన టీలో ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల దంతాల ఎనామిల్‌కు హాని కలుగుతుంది. దీనివల్ల దంతాలు సున్నితంగా మారతాయి మరియు దంతక్షయం వచ్చే అవకాశం ఉంది. 9. రక్తపోటు: ఎక్కువగా మరిగించిన టీలో కెఫైన్ అధికంగా ఉండటం వల్ల రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. అధిక రక్తపోటు ఉన్నవారు ఇలాంటి టీకి దూరంగా ఉండటం మంచిది. టీని ఎలా తయారు చేయాలి? టీని సరైన పద్ధతిలో తయారు చేస్తే దానిలోని పోషకాలను పొందవచ్చు మరియు దుష్ప్రభావాలను నివారించవచ్చు. నీటిని బాగా మరిగించి, ఆ తర్వాత కొద్దిసేపు చల్లారనివ్వాలి (సుమారు 80-90 డిగ్రీల సెల్సియస్). టీ ఆకులను నీటిలో 3-5 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉంచకూడదు. టీని మళ్ళీ మళ్ళీ వేడి చేయకూడదు. పాలు లేదా నిమ్మరసం కలుపుకోవచ్చు. ఇది టానిన్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. టీని ఎక్కువగా మరిగించడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కాబట్టి, సరైన పద్ధతిలో తయారు చేసిన టీని మితంగా తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సమతుల్య ఆహారం, తగినంత వ్యాయామం కూడా చాలా ముఖ్యం.

# చలికాలంలో అద్భుతం... ఈ పండు!

సృష్టిలో మనకు భగవంతుడు అనేక రకాల పండ్లను సృష్టించి ఇచ్చాడు. ఇవి కాలానుగుణంగా అందుబాటులోకి వస్తుంటాయి. ఏ కాలానికి ఆ కాలంలో దొరికే పండ్లను తినాలని వైద్యులు కూడా చెబుతుంటారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈ కాలంలో తినేపండ్లు చాలావున్నాయి. వాటిల్లో ప్రధానమైనది బొప్పాయి పండు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సి, ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్‌తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావాల్సిన అన్ని విటమిన్స్, మినరల్స్‌ను అందిస్తాయి. బొప్పాయి పండు ప్రయోజనాలు బొప్పాయిలోని పెప్సిన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బొప్పాయిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుగుపరుస్తాయి. బొప్పాయిలోని బీటా కెరోటిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మంచిది. బొప్పాయిలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. బొప్పాయిలోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయి. "చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు!" బొప్పాయిని ఎలా తీసుకోవాలి? నేరుగా పండుగా తినవచ్చు. బొప్పాయి జ్యూస్ తాగొచ్చు. కొందరు సలాడ్‌లో కలిపి తింటారు. అలాగే స్మూతీలో కలిపి తాగవచ్చు. కొన్ని వంటల్లో కూడా బొప్పాయిని ఉపయోగిస్తారు. అతిగా పచ్చి బొప్పాయిని తినడంవల్ల జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. అలర్జీ ఉన్నవారు బొప్పాయిని తినడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. పోషకాల నిధిలాంటి బొప్పాయిని రోజువారి ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. చల్లని వాతావరణంలో దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి లోపం తీరుతుంది. తద్వారా జీర్ణక్రియ బాగుంటుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 200 గ్రాముల బొప్పాయిని తినమని యోగా గురువులు, ఆయుర్వేద వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇలా తినడంవల్ల శరీరానికి సంపూర్ణ పోషణ అందుతుంది. శరీరానికి శక్తిని అందిస్తుంది. పోషకాల లోపాన్ని తగ్గిస్తుంది.



# స్పోర్ట్స్ న్యూస్

## టెక్నాలజీని దుర్వినియోగం చేశారు.. ఫిఫాపై క్రొయేషియా ఫిర్యాదు



ఫిఫా ప్రపంచ కప్ 2026లో క్రొయేషియా జట్టు నాకౌట్ దశలోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ జట్టు ఫిఫాపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. నాకౌట్‌లో పోర్చుగల్‌తో జరిగిన మ్యాచ్‌లో వీడియో అసిస్టెంట్ రిఫరీ(వీఏఆర్)తో పాటు ట్రియోండాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీని దుర్వినియోగం చేశారని క్రొయేషియా ఫుట్‌బాల్ సమాఖ్య ఆరోపించింది. రౌండ్ ఆఫ్-32లో పోర్చుగల్‌తో జరిగిన మ్యాచ్‌లో క్రొయేషియా 2-1తో ఓడింది. స్టాపేజ్ టైమ్‌లో జోస్కో గ్వార్డియోల్ చేసిన గోల్‌ను తొలుత రిఫరీ చెల్లుబాటు చేశాడు. అయితే సుదీర్ఘ వీఏఆర్ పరిశీలన అనంతరం ఆ గోల్‌ను ఆఫ్‌సైడ్‌గా ప్రకటించారు. ఫిఫా ఉపయోగిస్తున్న ట్రియోండా(బంతి పేరులోని సెన్సార్ డేటా ప్రకారం, గోల్‌కు ముందు ఇగోర్ మాటనోవిచ్ జుట్టుకు బంతి స్వల్పంగా తాకిందని గుర్తించి ఆఫ్‌సైడ్ నిర్ణయం తీసుకున్నారు. టీవీ రీప్లేల్లో మాత్రం ఆ గోల్ చెల్లుబాటయ్యేలా కనిపించడంతో వివాదం చెలరేగింది. ఈ ఘటనపై ఫిఫా స్పందించింది. ట్రియోండాలోని ఐఎంయూ (ఎఓజ) సెన్సార్లు బంతికి జరిగిన అత్యంత స్వల్ప స్పర్శను కూడా గుర్తించే సామర్థ్యం కలిగి ఉన్నాయని, దీంతో రిఫరీలు మరింత కచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరని వివరణ ఇచ్చింది. అయితే క్రొయేషియా ఫుట్‌బాల్ సమాఖ్య ఈ వాదనను తిరస్కరించింది. తీవ్రమైన తప్పిదాలను మాత్రమే సరిదిద్దడం వీఏఆర్ ఉద్దేశమని, కళ్లకు కనిపించని సూక్ష్మ డేటా ఆధారంగా మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేయడం క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. అంతేకాకుండా, పోర్చుగల్‌కు ఇచ్చిన పెనాల్టీ నిర్ణయంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ సందర్భంలో వీఏఆర్ జోక్యం అవసరం లేదని ఆరోపించింది. క్రొయేషియా ఫుట్‌బాల్ సమాఖ్య ప్రతినిధి టోమిస్లావ్ పాకాక్ ఈ విషయంపై మాట్లాడాడు. 'మా అభ్యంతరం రిఫరీ వ్యక్తిగత నిర్ణయాలపై కాదు. ఆ నిర్ణయాలకు దారితీసిన ప్రక్రియపైనే. వీఏఆర్ ప్రోటోకాల్‌ను సరిగా అమలు చేయలేదు. గ్వార్డియోల్ చేసిన గోల్‌ను ఆట స్ఫూర్తికి విరుద్ధంగా రద్దు చేశారు. ఆ గోల్ వేసి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. ఫుట్‌బాల్‌లో టెక్నాలజీని స్వాగతిస్తున్నాం. కానీ దానిని ఈ విధంగా ఉపయోగించడం ఫిఫాకు, జట్లకు, అభిమానులకు మేలు చేయదు. మా అభిమానులు, ఆటగాళ్ల నిరాశను ఈ ఫిర్యాదు తగ్గించకపోయినా.. ఈ నిర్ణయాలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఫిఫాను అధికారికంగా కోరుతున్నాం' అని ఆయన స్పష్టం చేశారు.

## ఫిఫా ప్రపంచ కప్: అమెరికా ఓటమి.. 'ట్రంప్ డ్యాన్స్' చేసిన బెల్జియం ప్లేయర్

ఫిఫా ప్రపంచ కప్ 2026లో ఆతిథ్య దేశం అమెరికాపై బెల్జియం 4-1 తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో అమెరికా టోర్నీ నుంచి నిష్క్రమించగా.. బెల్జియం క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు యూఎస్ ప్లేయర్ బలోగన్‌పై ఫిఫా నిషేధాన్ని ఎత్తివేయడం తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకుని ఫిఫా అధ్యక్షుడు ఇన్ఫాంటినితో మాట్లాడిన తర్వాతే ఈ నిర్ణయం వెలువడిందనే వార్తలు ఫుట్‌బాల్ ప్రపంచంలో తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ క్రమంలో అమెరికా ఓడిపోవడంతో ట్రంప్‌పై నెట్టింట ట్రోల్స్ మొదలయ్యాయి. మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత



బెల్జియం స్టార్ ప్లేయర్ రొమేలు లుకాకు చేసిన సెలబ్రేషన్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రంప్ తరచూ చేసే ఓ డ్యాన్స్ స్టెప్‌ను అనుకరిస్తూ లుకాకు సంబరాలు చేసుకోవడంతో అభిమానులు దీనిని ట్రంప్‌పై వ్యంగ్యంగా చేసిన చర్యగా చర్చించుకుంటున్నారు. మ్యాచ్ అనంతరం బెల్జియం మిడ్ ఫీల్డర్ యూరీ టిలెమాన్స్ కూడా బలోగన్ వివాదంపై స్పందించాడు. 'బాలోగన్‌కు మళ్లీ ఆడే అవకాశం ఇచ్చారన్న వార్త తెలిసిన వెంటనే మేమంతా సమావేశమయ్యాం. మాటలతో కాదు.. మైదానంలోనే సమాధానం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అదే చేశాం. జట్టు ప్రదర్శనపై గర్వంగా ఉంది. ఈ మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాలని మేము భావించాం. అమెరికాపై ఒత్తిడి పెడితే వారు తప్పులు చేస్తారని ముందే అంచనా వేశాం. అదే వ్యూహం విజయవంతమైంది' అని అతడు వివరించాడు. ఇదిలా ఉంటే, అమెరికా టోర్నీ నుంచి నిష్క్రమించిన తర్వాత ట్రంప్‌పై నెట్టింట ట్రోల్స్, మీమ్స్ మొదలయ్యాయి. కాగా లుకాకు చేసిన 'ట్రంప్ డ్యాన్స్' మాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

## సంజూను పక్కన పెట్టి మళ్లీ అదే తప్పు చేస్తున్నారు: మహ్మద్ కైఫ్

టీ20 ప్రపంచ కప్ తర్వాత భారత జట్టు ఇంకా గెలుపు రుచి చూడలేకపోతుంది. ఐర్లాండ్‌తో సిరీస్ ఓటమి, ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్ రద్దు కాగా, రెండో టీ20లో 4 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. అయితే ఐర్లాండ్ పర్యటన నుంచి పేలవ ప్రదర్శన కనబరుస్తున్న స్టార్ ఓపెనర్ సంజు శాంసన్‌ను రెండో టీ20లో తప్పించిన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పించారు. జింబాబ్వే పర్యటనకు ప్రకటించిన జట్టులోనూ సంజు శాంసన్‌కు చోటు దక్కలేదు. దీంతో అతడికి రెస్ట్ ఇచ్చారా? వేటు వేశారా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఈ విషయంపై స్పందించాడు.'టీ20 ప్రపంచ కప్‌లో చేసిన తప్పునే టీమిండియా మళ్లీ ఇప్పుడు చేస్తోంది. అప్పట్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా వచ్చారు. ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లను తీసుకొచ్చినప్పుడు వరుసగా వికెట్లు కోల్పోయారు. ఓ ఘోర ఓటమి తర్వాత సంజు శాంసన్‌కు అనూహ్యంగా జట్టులో చోటు దక్కింది. అతడు వచ్చిన తర్వాత రైట్, లెఫ్ట్ హ్యాండ్ కాంబినేషన్‌తో ఆ సమస్యకు పరిష్కారం దొరికింది. ఇప్పుడు కూడా ఐర్లాండ్‌తో సిరీస్ ఓడిన తర్వాతే మార్పులు చేశారు. అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ ఎడమచేతి బ్యాటర్లే. దీర్ఘకాలంలో ఈ జోడీ ఓపెనర్లుగా సరైన ఎంపిక కాదు. జట్టు టాపార్డర్‌లో తప్పనిసరిగా ఒక కుడిచేతి బ్యాటర్ ఉండాలి. సంజు శాంసన్ వంటి అనుభవజ్ఞుడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదు' అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఇదిలా ఉండగా, నేడు నాటింగ్‌హామ్ వేదికగా ఇంగ్లండ్-భారత్ మూడో టీ20లో తలపడనున్నాయి. ఇప్పటికే 1-0 తేడాతో ఇంగ్లండ్ ఆధిక్యంలో ఉంది. దీంతో ఈ మ్యాచ్‌లో అయినా విజయం సాధించాలనే పట్టుదలతో టీమిండియా బరిలోకి దిగనుంది. మరోవైపు అరంగేట్రం మ్యాచ్‌లో 14 పరుగులకే ఔటైన వైభవ్ సూర్యవంశీ.. మూడో టీ20లో భారీ ఇన్నింగ్స్ ఆడితే చూడాలని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.



## సంజూ శాంసన్‌కు అండగా నిలిచిన అజింక్య రహానే



జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన భారత టీ20 జట్టులో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌కు చోటు దక్కకపోవడంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. టీ20 ప్రపంచకప్2026ను భారత్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన శాంసన్‌ను పక్కన పెట్టడంపై టీమిండియా సీనియర్ క్రికెటర్ అజింక్య రహానే తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఈ మేరకు రహానే తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.'ఇటీవలి టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన హీరోని, జింబాబ్వే పర్యటనకు దూరం పెట్టడం నాకు చాలా వింతగా అనిపించింది. దీనిపై సెలెక్టర్లు శాంసన్‌తో చర్చించి ఉంటారని, సరైన సమాచారం ఇచ్చి ఉంటారని ఆశిస్తున్నాను. అతను త్వరలోనే మళ్లీ జాతీయ జట్టులోకి పునరాగమనం చేస్తాడనే నమ్మకం ఉంది' అని రహానే తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఆటగాళ్లకు, సెలెక్షన్ కమిటీకి మధ్య స్పష్టమైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో రహానే ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా రాణించి, ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్న శాంసన్‌కు తదుపరి సిరీస్‌లోనే చోటు దక్కకపోవడంపై అభిమానులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే క్రమంలో సీనియర్లను పక్కన పెడుతున్నారా? లేక శాంసన్‌కు విశ్రాంతినిచ్చారా? అనే కోణంలో చర్చలు నడుస్తున్నాయి. ఏదేమైనా, ప్రపంచకప్ విజేతగా నిలిచిన వెంటనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాబోయే రోజుల్లో శాంసన్ మళ్లీ జట్టులోకి వచ్చి.. సత్తా చాటుతాడని రహానేతో పాటు కోట్లాది మంది అభిమానులు బలంగా ఆశిస్తున్నారు.

## టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్‌కు మరో షాక్

టీమిండియా ఓపెనర్, టీ20 ప్రపంచ కప్2026 విన్నింగ్ స్టార్ సంజూ శాంసన్ ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. ఇప్పటికే జింబాబ్వే పర్యటనకు దూరమైన సంజూకు మరో షాక్ తగలనున్నట్లు తెలుస్తోంది. ఆసియా క్రీడల జట్టులోనూ అతడు స్థానం కోల్పోనున్నట్లు క్రీడా వర్గాలు అంటున్నాయి. గత నెలలో టీమిండియా సెలక్టర్లు 15 మంది సభ్యులతో ఆసియా క్రీడల కోసం జట్టును ప్రకటించారు. ఆసియా క్రీడల కోసం ప్రకటించిన ఆ జట్టులో ఇషాన్ కిషన్‌తో పాటు మరో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ ఉన్నాడు. అయితే ప్రస్తుతం ఆ జట్టు నుంచి కూడా సంజూను తప్పించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు క్రీడావర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐర్లాండ్ సిరీస్, ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20లో దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఆ మూడు మ్యాచుల్లో కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20లో సంజూ స్థానంలో వైభవ్ సూర్యవంశిని తుది జట్టులోకి తీసుకుంది. అంతేకాక జింబాబ్వే పర్యటనకు కూడా అతడిని ఎంపిక చేయలేదు. దీంతో విశ్రాంతి పేరుతో



సెలెక్టర్లు సంజూను తప్పించారనే ప్రచారం జోరుగా సాగుతోంది. జింబాబ్వే సిరీస్‌కు సంజూ స్థానంలో యువ వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు అవకాశం కల్పించింది బీసీసీఐ. ఇక ఏషియన్ గేమ్స్ విషయానికి వస్తే.. ఈ క్రీడలు ఏడాది సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్నాయి. మొత్తంగా యువ ఆటగాళ్లకు అవకాశాల పేరుతో సంజూ టీ20 కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలని కొందరు బీసీసీఐ పెద్దలు యోచిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## 38 ఏళ్లకే కన్నుమూసిన అఫ్ఘనిస్థాన్ మాజీ పేసర్..!

అఫ్గనిస్థాన్ మాజీ క్రికెటర్ షపూర్ జద్రాన్ కన్నుమూశాడు. కొన్నాళ్లుగా ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడుతున్న అతడు మృత్యువుతో పోరాడి తనువు చాలించాడు. రోగ నిరోధక వ్యవస్థను నాశనం చేసే హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసిస్టోసిస్ ( కారణంగా 38 ఏళ్ల వయసులోనే జద్రాన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లాడు. జద్రాన్ మరణ వార్తను అఫ్గన్ క్రికెట్ ఎక్స్ పోస్ట్ ద్వారా వెల్లడించింది. మాజీ పేసర్ షపూర్ జద్రాన్ మరణంతో అఫ్గనిస్థాన్ క్రికెట్లో తీవ్ర విషాదం నెలకొంది. పొడగరి పేసరైన అతడి మృతిపట్ల అఫ్గన్ బోర్డు విచారం వ్యక్తం చేసింది. 'అఫ్గన్ క్రికెట్‌కు పునాది వేసిన వారిలో జద్రాన్ ఒకరు. అతడి అంకితభావం, నిబద్ధత అఫ్గన్ క్రికెట్ అభివృద్ధిలో ఎంతో కీలకమైంది. మా దేశం గర్వపడే ఆటగాడు అతడు. తొలినాళ్లలోనే అఫ్గన్ టీమ్ అంతర్జాతీయంగా గుర్తింపు సాధించడంలో జద్రాన్ కృషి ఉంది' అని ఏసీబీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. కొన్ని రోజుల క్రితం చికిత్స కోసం భారత్‌కు వచ్చిన జద్రాన్.. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందాడు. అయినా అతడి ఆరోగ్యం మెరుగవ్వలేదు. పదిహేడేళ్ల క్రితం అఫ్గనిస్థాన్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన షపూర్ జద్రాన్ నిరుడు అక్టోబర్ నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. వైద్య పరీక్షల అనంతరం అతడికి హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసిస్టోసిస్ (ఊఒఊ) అనే ప్రాణాంతకమైన జబ్బు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. మామూలుగా చిన్న పిల్లల్లో కనిపించే ఈ జబ్బు 37 ఏళ్ల షపూర్‌లో కనిపించడం డాక్టర్లను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సమస్య కారణంగా ఇన్నిరోజులు షపూర్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడు. హెచ్‌ఎల్‌హెచ్ సమస్య కారణంగా వాపు ఎక్కువవుతాయి. రోగనిరోధక వ్యవస్థ అతిగా స్పందించడం మూలంగా.. ఎముకల మజ్జ, కాలేయం, ప్లీహం, లింఫ్ గ్రంథులు వంటి వాటి పనితీరు దెబ్బ తింటాయి. ఆరడుగుల 2 ఇంచుల పొడవుండే షపూర్ జులపాల జుత్తుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 80 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడీ పేసర్. 2009 నుంచి 2020 మధ్య కాలంలో ఈ పొడగరి స్పీడ్‌స్టర్ 44 వన్డేలు, 36 టీ20ల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.



# సినిమా

## సమంతపై అఖిల్ ప్రశంసలు.. మాజీ వదినను మరువని వైనం!




: అక్కినేని యంగ్ హీరో అఖిల్ తన కొత్త సినిమా 'లెనిన్' ప్రమోషన్స్‌లో భాగంగా మాజీ వదిన, స్టార్ హీరోయిన్ సమంతపై చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సమంత లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం' ట్రైలర్ అదిరిపోయిందని, ఆమె యాక్టింగ్ సూపర్బ్ అంటూ అఖిల్ ఓపెన్‌గా ప్రశంసలు కురిపించాడు. ఒకప్పుడు ఒకే కుటుంబంలో భాగమైన అఖిల్, సమంత ఇప్పుడు తమ తమ జీవితాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ.. ఒకరిపై ఒకరు గౌరవంతో మాట్లాడుకోవడం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ పాజిటివ్ స్పందనలను చూసి అక్కినేని, సమంత అభిమానులు సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2026 మోస్ట్ అవైటెడ్ మూవీస్ రిలీజ్ డేట్స్ ఇవే! ఇంటర్వ్యూలో హాట్ టాపిక్: టాలీవుడ్‌లో సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి ఎలాగైనా గట్టి కంబ్యాక్ ఇవ్వాలని పక్కా ప్లాన్‌తో ఉన్నాడు. ఆయన నటించిన 'లెనిన్' సినిమా జూలై 10న రిలీజ్ కానుంది. ఇక ఈ క్రమంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న అఖిల్.. సమంత సినిమా ప్రస్తావన రాగానే ఎంతో హుందాగా స్పందించి అందరి మనసులు గెలుచుకున్నాడు. సమంత యాక్టింగ్ సూపర్బ్: సమంత మెయిన్ లీడ్‌లో నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా గురించి అఖిల్ మాట్లాడుతూ.. తాను ఈ సినిమాను ఇంకా చూడలేదని, కానీ మూవీపై చాలా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయని చెప్పాడు. "'మా ఇంటి బంగారం' ట్రైలర్ చూసాను, అందులో సమంత నటన చాలా ఇంప్రెస్ చేసింది.ఇక ట్రైలర్ చూడగానే సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుందనిపించింది" అంటూ అఖిల్ మెచ్చుకున్నాడు.ఫ్యాన్స్ దిల్ ఖుష్: సినిమా యూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పిన అఖిల్.. సమంతకు కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపాడు. ఒకప్పుడు ఒకే ఫామిలీ పర్సన్స్ అయినా వీరు ఇద్దరు పరస్పరం గౌరవంతో మాట్లాడుకోవడం చూసి రెండు వైపుల ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఫుల్ హ్యాపీగా రియాక్ట్ అవుతున్నారు. మాస్ లుక్‌లో అఖిల్ 'లెనిన్': ఇక జూలై 10న రాబోతున్న అఖిల్ 'లెనిన్' సినిమా విషయానికి వస్తే.. ఇది ప్యూర్ రాయలసీమ పల్లెటూరి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. ఇందులో అఖిల్ మునుపెన్నడూ లేని విధంగా మాస్ అండ్ రగ్గడ్ లుక్‌లో కనిపించబోతున్నాడు. 'వినరో భాగ్యం విష్ణు కథ' ఫేమ్ మురళీ కిషోర్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక కింగ్ నాగార్జున, సూర్యదేవర నాగవంశీ కలిసి ఈ సినిమాను భారీగా నిర్మించారు. ఇలా ఒకవైపు మాజీ వదిన సమంత సినిమాకు హృదయపూర్వకంగా ఆల్ ది బెస్ట్ చెబుతూనే.. మరోవైపు తన 'లెనిన్' సినిమాతో థియేటర్లలో మాస్ జాతర చేయడానికి అఖిల్ రెడీ అయిపోయాడు. మరి ఈ జూలై 10న రాబోతున్న ఈ పల్లెటూరి యాక్షన్ డ్రామా అఖిల్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందో లేదో చూడాలి.

## జాన్వీ కపూర్ ని మళ్ళీ చూసేది ఎప్పుడో?



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ కి కాలం కలిసి రావడం లేదు. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 8 ఏళ్లు అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ హిట్ ను సొంతం చేసుకోలేక పోయింది. నటిగా నిరూపించుకుందాం అని చేసిన ప్రయత్నాలు సైతం నిరాశను మిగిల్చాయి. కమర్షియల్ పాత్రలు చేస్తే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందాల ఆరబోతకు తప్ప జాన్వీ కపూర్ దేనికీ పనికి రావడం లేదు అంటూ చాలా మంది విమర్శిస్తున్నారు. ఆ మధ్య వచ్చిన దేవర సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర ఏంటి, ఆమె గురించి వచ్చిన కామెంట్స్ ఏంటో తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ నుంచి వచ్చిన సన్నీ సంస్కారి కి తులసి కుమారి సినిమా విషయమై జాన్వీ కపూర్ ఎదుర్కొన్న విమర్శల గురించి కూడా అందరికీ తెలిసిందే. తాజాగా పెద్ది సినిమా విషయంలోనూ జాన్వీ కపూర్ అదే విమర్శలు ఎదుర్కొంది.జాన్వీ కపూర్ పెద్ది సినిమా వివాదం... జాన్వీ కపూర్ పెద్ది సినిమాతో టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా మారడం ఖాయం అని అంతా అనుకున్నారు. బుచ్చి బాబు సినిమాలో హీరోయిన్ కి మంచి ప్రాధాన్యత ఉంటుంది. కనుక పెద్ది తర్వాత జాన్వీ కపూర్ టాలీవుడ్ నుంచి వరుస ఆఫర్లు దక్కించుకోవడం కన్ఫర్మ్ అని అంతా భావించారు. కానీ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర వివాదాస్పదం అయింది. దాంతో చాలా సీన్స్ తగ్గించారు. సినిమాలో జాన్వీ స్క్రీన్ ప్రెజెన్స్ తక్కువ ఉంది. వివాదాస్పద సీన్స్ కట్ చేయడంతో అసలు జాన్వీ ఉందా? లేదా? అన్నట్లుగా పరిస్థితి మారిందని ప్రేక్షకులు అంటున్నారు. పెద్ది సినిమా ఫలితంతో సంబంధం లేకుండా జాన్వీ కపూర్ కి వరుస ఆఫర్లు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జాన్వీ కపూర్ తో వర్క్ చేయడానికి టాలీవుడ్ హీరోలు ఆసక్తి కనబర్చడం లేదట. ఎన్టీఆర్, రామ్ చరణ్ సినిమాల్లో... బాలీవుడ్ లో జాన్వీ కపూర్ గత ఆరు ఏడు ఏళ్లుగా చాలా సినిమాలు చేసింది. కానీ వాటిల్లో ఏ ఒక్కటి హిట్ కాలేదు. హీరోలకు జోడీగా నటించిన సినిమాలు, ఆమె లేడీ ఓరియంటెడ్ సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. అయినా కూడా టాలీవుడ్లో శ్రీదేవికి ఉన్న ఫాలోయింగ్ కారణంగా జాన్వీ కపూర్ కి ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్స్ తో నటించే అవకాశం దక్కింది. కానీ ఆ రెండు సినిమాలు సైతం హిందీ సినిమాల మాదిరిగా నిరాశ ను మిగల్చడంతో జాన్వీ కపూర్ కి అక్కడ, ఇక్కడ దారులు మూసుకు పోయినట్లే అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్లో జాన్వీ అడుగు పెట్టక ముందు తెలుగు నిర్మాతలు భారీ పారితోషికం ఆఫర్ చేసి మరీ తమ సినిమాల్లో నటింపజేసేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. అసలు జాన్వీ కపూర్ ను తమ సినిమాల్లో అవసరమా అన్నట్లు నిర్మాతలు ఆలోచిస్తున్నారట. బాలీవుడ్ సినిమాలో జాన్వీ కపూర్.. జాన్వీ కపూర్ ప్రస్తుతం బాలీవుడ్లో ఒక వెబ్ సిరీస్ చేసేందుకు గాను రెడీ అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో ఒక హిందీ సినిమా సైతం సైన్ చేసిందని, త్వరలోనే ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కానీ తెలుగులో మాత్రం జాన్వీ కపూర్ కి కొత్త ఆఫర్ ఒక్కటి కూడా తలుపు తట్టిన దాఖలాలు లేవు. జాన్వీ కపూర్ విషయంలో బాలీవుడ్ నిర్మాతలు ఇప్పటికీ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ టాలీవుడ్ నిర్మాతలు మాత్రం కేవలం రెండు సినిమాలకే బాబోయ్ నీకో దండం తల్లి అన్నట్లుగా దూరం జరుగుతున్నారు. స్టార్ హీరోల సినిమాల్లో జాన్వీ కపూర్ కనిపించాలి అంటే కచ్చితంగా బాలీవుడ్లో కనీసం ఒకటి రెండు అయినా హిట్స్ పడాల్సిందే.

## మహేష్ తర్వాత బన్నీకి ఛాన్సుందా! జక్కన్న మైండ్‌లో ఏం ఉంది

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సినిమా అంటే టాలీవుడ్‌లోనే కాదు.. ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా ఒక సంచలనం. టాలీవుడ్‌లోని టాప్ స్టార్స్ అందరినీ తన సినిమాలతో పాన్ వరల్డ్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఆయన సొంతం. ఇప్పటికే ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలతో సరికొత్త రికార్డులు సృష్టించిన రాజమౌళి.. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో తదుపరి భారీ అడ్వెంచర్ చిత్రాన్ని తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నారు. అయితే టాలీవుడ్ టాప్ లీగ్‌లో ఉన్న హీరోలందరిలో రాజమౌళితో ఇప్పటివరకు సినిమా చేయని ఏకైక పెద్ద స్టార్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాత్రమే. దీంతో మహేష్ బాబు ప్రాజెక్ట్ తర్వాత బన్నీకి ఛాన్స్ దక్కుతుందా? అనే చర్చ ఫిలిం నగర్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. నిజానికి అల్లు అర్జున్ తనను తాను ఒక గ్లోబల్ స్టార్‌గా... నేషనల్ వైడ్ క్రేజ్ ఉన్న నటుడిగా ఎప్పుడో నిరూపించుకున్నారు. 'పుష్ప' ఫ్రాంఛైజీతో నార్త్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేయడమే కాకుండా.. తెలుగు చలనచిత్ర పరిశ్రమ చరిత్రలోనే ఉత్తమ నటుడిగా.. 'జాతీయ అవార్డు' అందుకున్న ఏకైక హీరోగా బన్నీ రికార్డు సృష్టించారు. తనదైన మేనరిజమ్స్, అద్భుతమైన నటన, డాన్సులతో పాన్ ఇండియా స్థాయిని దాటి గ్లోబల్ ఆడియన్స్‌ను సైతం అలరిస్తున్న అల్లు అర్జున్ రేంజ్.. కచ్చితంగా రాజమౌళి మార్క్ లార్జర్ దేన్ లైఫ్ క్యారెక్టరైజేషన్స్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే గతంలో వీరిద్దరి కాంబినేషన్ సెట్ కాకపోవడం వెనుక ఇండస్ట్రీలో ఒక బలమైన ప్రచారం ఉంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వచ్చిన 'మగధీర' చిత్ర నిర్మాణ సమయంలో నిర్మాత అల్లు అరవింద్‌కు – రాజమౌళికి మధ్య కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ (అభిప్రాయ బేధాలు) వచ్చాయనే టాక్ ఉంది. ఆ కారణంగానే రాజమౌళి ఆ తర్వాత అల్లు కాంపౌండ్ హీరో అయిన అల్లు అర్జున్‌తో సినిమా చేయడానికి ఆసక్తి చూపించలేదనే రూమర్స్ గతంలో గట్టిగా వినిపించాయి. ఈ వివాదం వల్లే ఇంతటి క్రేజీ కాంబినేషన్ ఇన్నేళ్లుగా పట్టాలెక్కలేదని అంటుంటారు.. కానీ కాలంతో పాటే సమీకరణాలు మారుతుంటాయి. సినిమా ఇండస్ట్రీలో శాశ్వత శత్రుత్వాలు, శాశ్వత మిత్రత్వాలు ఉండవు. 'మగధీర' నాటి విషయాలను పక్కన పెడితే.. రాజమౌళి కూడా అల్లు అర్జున్ ఎదుగుదలను.. అతడి హార్డ్ వర్క్– డెడికేషన్, స్క్రీన్ ప్రెజెన్స్‌ను పలు సందర్భాల్లో అభినందించారు.



## ప్రతి రోజు ఒక కొత్త బ్రాండ్: కోట్లు కొల్లగొడుతున్న జాన్వీ!

: బాలీవుడ్ స్టార్ కిడ్, టాలీవుడ్ క్రేజీ బ్యూటీ జాన్వీ కపూర్ వెండితెరపైనే కాదు.. డిజిటల్ ప్రపంచంలోనూ తిరుగులేని సామ్రాజ్యాన్ని సృష్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 2.67 కోట్లకు పైగా ఉన్న ఫాలోయింగ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఉన్న క్రేజ్‌ను ఈ యంగ్ బ్యూటీ క్యాష్ చేసుకుంటున్న తీరు చూస్తుంటే ట్రేడ్ వర్గాలు సైతం ముక్కున వేలేసుకుంటున్నాయి. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఈ భామతో ప్రమోషన్స్ చేయించేందుకు క్యూ కడుతుండటంతో జాన్వీ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీల డిజిటల్ షోరూమ్‌లుగా మారిపోయాయి. ంఇన్‌స్టాగ్రామ్‌లో జాన్వీ కపూర్ పోస్ట్ చేసే ఒక్కో ప్రమోషనల్ కంటెంట్ వెనుక భారీ వ్యాపార సామ్రాజ్యం దాగి ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..ఈ భామ ఒకే ఒక్క యాడ్ పోస్ట్ లేదా రీల్ కోసం సుమారు 7 లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేస్తోంది. అలాగే ఎక్స్ ఖాతాలో చేసే పోస్టులకు లక్షల్లో డిమాండ్ చేస్తోంది. కేవలం విడివిడి పోస్టులే కాకుండా ఒప్పో, లెన్స్‌కార్ట్, తుమి, హావెల్స్ వంటి అగ్రశ్రేణి కంపెనీలకు గంపగుత్తగా (బల్క్ ప్యాకేజీ) బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. ఏడాదికి 1 కోటి నుండి 2.5 కోట్ల వరకు ఒప్పందాలు కుదుర్చుకుంటోందని టాక్ వినిపిస్తోంది. కపూర్ డిజిటల్ ఆదాయం ఊహకందని స్థాయిలో ఉంది. ఒక నెలలో కనీసం డజనుకు పైగా విభిన్న బ్రాండ్స్ (లైఫ్ స్టైల్, గ్యాడ్జెట్స్, బ్యూటీ ప్రొడక్ట్స్) ప్రకటనలను నిరంతరాయంగా పోస్ట్ చేస్తూనే ఉంటుంది. ఈ రకంగా చూసినా.. సోషల్ మీడియా వేదికల ద్వారానే ఈ బ్యూటీ నెలవారీ ఆదాయం 1.5 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ప్రస్తుతం డిజిటల్ మార్కెట్లో ఇంతటి క్రేజ్, కమర్షియల్ వాల్యూ ఉన్న మరో స్టార్ బ్యూటీ బాలీవుడ్‌లో లేరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కేవలం డిజిటల్ ప్రమోషన్స్ మాత్రమే కాకుండా... సినిమాల పరంగానూ జాన్వీ కపూర్ పారితోషికం ఆకాశాన్ని తాకుతోంది. హిందీ చిత్రసీమలో ఈ భామ నటిస్తున్న ఒక్కో సినిమాకు బడ్జెట్ – ప్రొడక్షన్ హౌస్‌ను బట్టి సుమారు 5 కోట్ల నుండి 6 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటోంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో పాటు గ్లామర్ పాత్రలకు సమన్యాయం చేస్తుండటంతో బాలీవుడ్ మేకర్స్ ఈ యంగ్ బ్యూటీ అడిగినంత ఇచ్చేందుకు వెనుకాడటం లేదు. మరోవైపు.. సౌత్ ఇండియాలో (టాలీవుడ్‌లో) జాన్వీ కపూర్ ఎంట్రీ ఒక సంచలనంగా మారింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించిన 'దేవర' చిత్రానికి గానూ దాదాపు 2 కోట్ల నుండి 3 కోట్ల వరకు పారితోషికం అందుకున్నట్లు టాలీవుడ్ టాక్. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' కోసం దాదాపు 4 కోట్ల పారితోషికాన్ని వసూలు చేసిందని ప్రచారం ఉన్నా.. దానిపై అధికారికంగా క్లారిటీ లేదు. ఇలా సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ జాన్వీ కపూర్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది.




Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com